సూపర్ స్టార్ ఫ్యాన్స్‌కి క్రేజీ న్యూస్..

SSMB 29 షూటింగ్ ప్రాసెస్‌ని రివర్స్ చేసిన డైరెక్టర్ రాజమౌళి!

8 లో..

తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..



పోనీ, ట్రిపుల్‌ఆర్‌ని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పక్కనుంచి మళ్లిద్దామా సార్!

సంపుటి : 22 సంచిక : 319 | శనివారం అక్టోబర్ 26 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5



# పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్

- సుందరీకరణకు ఓకే...ఇల్ల కూల్చివేతలకు నో
- మూసీ సుందరీకరణ పేరుతో స్కామ్
- సుందరీకరణతో దబ్బులు దండుకునే యత్నం
- బిఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కార్
- రాబర్ట్ వాద్రాకు ప్రాజెక్ట్ కట్టబెట్టే యత్నం
- మూసీ బాధితులకు మద్దతుగా ధర్నాలో బిజెపి నేతల విమర్శలు

మూసీ సుందరీకరణకుతాము వ్యతిరేకం కాదని,మూసీ పరివాహకంలో పేదలను తరిమివేయదాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని బిజెపి స్పష్టం చేసింది. పేదలకు అన్యాయం జరగకుండా మూసీ సుందరీకరణ చేపడితే తాము కరసేవ కూడా చేస్తామని స్పష్టం చేసింది. మూసీ పేదలకు మద్దతుగా ఇందిరాపార్క్ వద్ద బిజెపి చేపట్టిన ధర్నాలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటెల రాజేందర్, మహేశ్వర్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

**కబురు, హైదరాబాద్ అక్టోబర్ 25**
మూసీ ప్రాజెక్ట్‌కు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ప్రాజెక్టును విరమించుకుంటానంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం.. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లలో నివాసం ఉండేందుకు మేము సిద్ధం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోందని.. నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ శంకుస్థాపన చేయలేదని, భూమి పూజ చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇవ్వకపోగా ఏండ్లుగా నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను కూలుస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని.. ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసిపూసి మారేడుకాయ చేశారన్నారు. ప్రజలను సోనియా, రాహుల్, రేవంత్ మభ్యపెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేశారని.. ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారని తెలిపారు. కేసీఆర్ దారిలోనే రేవంత్ వెళు న్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. కానీ పేదల ఇండ్లను కూలిస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ సుందరీకరణ చేసుకోవాలన్నారు.

# యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీపై

## సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



**కబురు, హైదరాబాద్ అక్టోబర్ 25**

సీఎం రేవంత్ రెడ్డి అంత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్... యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ తెలంగాణ క్రీడా విధానానికి సంబంధించిన ఫైనల్ డ్రాఫ్ట్‌ను నవంబరు నెలాఖరులోగా సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

మనం రూపొందించే పాలసీ దేశంలోనే అత్యుత్తమ పాలసీగా ఉండాలని, అందుకు విస్తృత అధ్యయనం, నిపుణులు, క్రీడాకారులతో విస్తృత స్థాయిలో సంప్రదింపులు చేయాలని సూచించారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న క్రీడా వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని, ఇప్పటికే ఉన్న స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ కి సంబంధించిన బిల్లు సాధ్యమైనంత త్వరగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీలో భాగమైన యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణకు సంబంధించి పలు వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అందులో చేయాల్సిన మార్పులు చేర్పులను సీఎం వారికి సూచించారు.తన దక్షిణ కొరియా పర్యటన సందర్భంగా అక్కడి కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా గుర్తించిన అంశాలను తెలియజేశారు.. రెండు రోజుల క్రితం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి దక్షిణ కొరియా క్రీడా వర్సిటీ ప్రతినిధులతో చర్చించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు.

2 లో



## గత ప్రభుత్వాల మాదిరి కాదు..

## మాది ప్రజాస్వామ్య ప్రభుత్వం

యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. తాను హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగారని.. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరాల్లో ఒకటిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నరెడ్కో ప్రాపర్టీ షోకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు."తెలంగాణ ప్రగతిలో నరెడ్కో ఒక భాగం. మా ప్రభుత్వం నరెడ్కోకు అండగా ఉంటుంది. గతంలో ఉన్న అనుమతులను మా ప్రభుత్వం రద్దు చేయదు. క్రెడాయ్, ట్రెడ్కో, నరెడ్కో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేయండి. నెలకు ఒకసారైనా మీతో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓఆర్‌ఆర్ నిర్మించింది. ఇప్పుడు ఆర్‌ఆర్‌ఆర్ నిర్మిస్తున్నాం. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతున్నాం. ప్రపంచ స్థాయి స్కిల్ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ తీసుకొస్తున్నాం. నగరంలో మౌలికసదుపాయాల కల్పన కోసం రూ.10వేల కోట్లు కేటాయించాం. మా ప్రభుత్వం వ్యాపార రంగానికి అండగా ఉంటుంది. మాది ప్రజాస్వామ్య ప్రభుత్వం. గత ప్రభుత్వాల మాదిరి కాదు" అని ఉత్తమ్ అన్నారు.

# మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

- ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దు
- పరువు నష్టం కేసు విచారణ వచ్చే నెల 21కి వాయిదా



**కబురు, హైదరాబాద్ అక్టోబర్ 25**
మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు మొట్టికాయలు వేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని మండిపడింది. ఓ బాధ్యత కలిగిన మహిళా మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగించిదని వ్యాఖ్యానించింది. అలాంటి వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని తెలిపింది.

02

# కరెంటే ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది



- కాంగ్రెస్ పది నెలల పాలనలో మళ్లీ పాతరోజులు
- ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించండి
- ఇఆర్‌సి బహిరంగ విచారణలో కెటిఆర్ వినతి

**రాజన్నసిరిసిల్ల, కబురు, హైదరాబాద్ అక్టోబర్ 25**
కరెంట్ ఛార్జీల పెంపు కారణంగానే తెలంగాణ ఉద్యమం పుట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆనాడు ఛార్జీలు పెంచితేనే కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టారని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే అదే పరిస్థితి తేవటం శోచనీయమని అన్నారు. ఈఆర్సీ ఛైర్మన్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని.. ఈ ప్రాంత బిడ్డగా తెలంగాణ ప్రయోజనాలకు నష్టం చేకూర్చే ప్రతిపాదనలను తిరస్కరించాలని మిమ్మల్ని కోరుతున్నా అని అన్నారు. విద్యుత్ వ్యాపార వస్తువుగా చూడవద్దని.. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి చోదక శక్తిగా భావించాలని కోరారు.

మిగతాద్ది 2 లో



# హైదరాబాద్‌లో పోలీస్ కుటుంబాల ఆందోళన

- సచివాలయం ముందు ధర్నాకు యత్నం
- ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేయాలి
- అడ్డుకుని పంపించేసిన పోలీసులు

02

**కబురు, హైదరాబాద్ అక్టోబర్ 25**
పోలీస్ కానిస్టేబుల్ భార్యల ముట్టడితో సచివాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. 'ఏక్ పోలీస్ ఏక్ స్టేట్' విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసు కానిస్టేబుల్ భార్యలు శుక్రవారం నాడు సచివాలయం ముట్టడికి యత్నించారు. 'ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేసి తమ భర్తలకు ఒక దగ్గర డ్యూటీ చేసే అవకాశం కల్పించాలని కానిస్టేబుళ్ల భార్యలు డిమాండ్ చేశారు. అది అమలు అయ్యే వరకు మెస్ తీసివేసి ఒకే దగ్గర 3 నుంచి 5 సంవత్సరాలు పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిక్రూట్‌మెంట్ విధానంలో ప్రత్యేక బలగాలుగా కొంతమంది ఉద్యోగులను తీసుకుంటారని, బెటాలియన్ల ఉద్యోగాలు చేయడం వల్ల తాము కుటుంబాలకు దూరమవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం..

## అందుకు మేం సిద్ధమే



తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# వ్యాపార నిపుణతలో విలువల నిబద్ధత

రతన్ టాటాతో మా మొదటి సంకర్షణ సంతోషదాయకమైనది కాదు. తీవ్ర కాలుష్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతుంటే నిర్మలమైన గాలి పౌరుల హక్కు అని ఎలుగెత్తుతూ మేము ఒక ఉద్యమాన్ని ప్రారంభించాము. పిఎమ్ 2.5 అనే కణ రూప ద్రవ్యాన్ని డీజిల్ ఉద్గారిస్తుందనే వాస్తవాన్ని వైజ్ఞానిక పరిశోధనలు అప్పుడప్పుడే ధ్రువీకరిస్తున్న కాలమది. 1990ల నడిమి సంవత్సరాలలో అదొక కొత్త విషయం. డీజిల్‌తో నడిచే వాహనాల నుంచి పిఎమ్ 2.5 రేణువులు ఉద్గారమై గాలిలో కలిసి, ఆ కాలుష్య గాలిని పీల్చిన వారి ఊపిరితిత్తులలోకి చొచ్చుకుపోతాయి. పౌరుల ఆరోగ్యం దృష్ట్యా డీజిల్‌తో నడిచే వాహనాలతో వాటిల్లే ఆరోగ్య ప్రమాదాల గురించి నేను, (కీర్తిశేషుడు అయిన) నా సహచరుడు అనీల్ అగర్వాల్ విపులంగా రాశాము. వెన్వెంటనే మాకు టాటా మోటార్స్ కంపెనీ నుంచి ఒక పరువు నష్టం నోటీస్ వచ్చింది. అపనిందలతో తమ వ్యాపార నష్టానికి కారకులమవుతున్నామనేది ఆ హెచ్చరిక సారాంశం. రతన్ టాటా తన ఆటోమొబైల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన రోజులవి. అది డీజిల్‌తో నడిచే వాహనం. తత్కారణంగా ప్రత్యర్థి కంపెనీలు (పెట్రోల్ కార్ల ఉత్పత్తిదారులు) అయిన మారుతి సుజుకి మొదలైన వాటి కంటే నానోకు విశేష స్థాయిలో వ్యాపార అనుకూలత సమకూరే అవకాశమున్నది. ఇదలా ఉంచితే టాటా మోటార్స్ మాకు జారీ చేసిన లాయర్ నోటీసుపై మేము ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. న్యాయస్థానంలో పోరాడడానికి నిశ్చయించుకున్నాం. దేశ సర్వోన్నత న్యాయస్థానంలో మాకు, టాటా మోటార్స్‌కు మధ్య తీవ్ర న్యాయపోరాటమే జరిగింది. మేము మా వాదనకే దృఢంగా కట్టుబడి ఉన్నాం.అయితే ఈ న్యాయపోరాటంలో మా పరస్పర ఆగ్రహం నెమ్మదిగా శాంతించింది. అంతిమంగా నేను ఒక వాస్తవాన్ని గ్రహించాను: మేము డీజిల్ కార్లకు వ్యతిరేకంగా ఉద్యమించింది టాటా మోటార్స్ ప్రత్యర్థి కంపెనీల (పెట్రోల్ వాహనాల తయారీదారులు) తరపున అని తప్పుగా విశ్వసించినందునే రతన్ టాటా మాకు వ్యతిరేకంగా న్యాయపోరాటానికి ఉపక్రమించారు. అలాగే పిఎమ్ 2.5 విషయమై వైజ్ఞానిక పరిశోధనలు ధ్రువీకరిస్తున్న వాస్తవాల ప్రాతిపదికన మేము మా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని నిరూపణ అవడంతో రతన్ మా నిజాయితీని గుర్తించారు. ఆటోమోటివ్ ఇంధనంగా డీజిల్ ప్రజల ఆరోగ్యానికి ఎనలేని హానికారి అవుతుందనే విషయాన్ని ఆయన అర్థం చేసుకున్నారు. దీంతో మా ఉద్యమం పట్ల ఆయన అభిప్రాయాలు, ఆలోచనలు మారాయి. అయితే టాటా మోటార్స్ తన డీజిల్ కార్ ప్రాజెక్టు నుంచి వెనక్కు తగ్గినట్టుగా భావించనవసరం లేదు. ఆ కంపెనీ ఆ వాహనాల ఉత్పత్తితో ముందుకు సాగింది. మేమూ, డీజిల్ వాహనాలకు వ్యతిరేకంగా మా ఉద్యమాన్ని విడనాడలేదు. మరి ఈ వ్యవహారం ఎలా ఒక కొలిక్కి వచ్చిందో తెలుసా? విరుద్ధ అభిప్రాయాలను ఆమోదించడమనే పాత కాలం మంచి ప్రజాస్వామిక సంప్రదాయాల స్ఫూర్తితో ఆ వివాదం ముగిసింది. రతన్ టాటా తన నానో కార్లను తొలుత ఢిల్లీ ఆటో మొబైల్ ఎగ్జిబిషన్‌లో విడుదల చేశారు. ఆ సందర్భంగా ఆయన నా పేరును ప్రస్తావించి సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే నానో, సునీతా నారాయణ్ ఆమోదం పొందగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు! ఆశ్చర్యపోయాను, వినమ్రంగా రతన్ టాటా విశాల, నిష్పాక్షిక దృక్పథాన్ని అంగీకరించాను.

రతన్ టాటాతో నా రెండో అనుభవం మరింత వ్యక్తిగతమైనది, మనసును తాకేది. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హయాంలో ఒకసారి నేను ఒక ఉన్నతస్థాయి విందు సమావేశంలో పాల్గొన్నాను. అత్యున్నత స్థాయి అధికారులు, పారిశ్రామిక దిగ్గజాలు, ప్రభావ ప్రాబల్యాలుగల రాజకీయ నాయకులు ఉన్న సమావేశమది. దేశ జనాభాలోని ప్రతి ఆదాయ వర్గం వారి అవసరాలను తమ ఆటోమొబైల్ కంపెనీ ఎలా తీరుస్తుందో రతన్ టాటా వివరిస్తున్నారు. ఆయన అప్పుడే బ్రిటన్‌లోని ఆటోమొబైల్ దిగ్గజం జాగ్వార్ కంపెనీని స్వాయత్తం చేసుకున్నారు. సంపన్నులు, సెలెబ్రిటీలు, ఉన్నత స్థాయి అధికారులకు మాత్రమే లభ్యమయ్యే కారు అది. మొట్టమొదటిసారి కారు కొనుక్కోదలిచిన వినియోగదారులకు అందుబాటులో ఉండేది నానో. ఆయన మాటల మధ్యలో నేను జోక్యం చేసుకుని ఒక విషయాన్ని చెప్పడాన్ని రతన్ మరచిపోయారని వ్యాఖ్యానించాను. ఆయన కళ్లలో ఏదో కలత పొడసూపడం నాకు స్పష్టంగా కనిపించింది. పర్యావరణ ఉద్యమకారిణిగా నేను ఏదైనా ఇబ్బందికరమైన విషయాలను వెల్లడిస్తానని ఆయన అనుకున్నారు కాబోలు! అయితే నేను ఆయనకుగానీ మరెవరికిగానీ అప్రియమైన విషయాలు ఏవీ చెప్పలేదు. టాటా మోటార్స్ బస్సులు కూడా తయారు చేస్తున్నదని, అవి, కార్ల కంటే ఎంతో ఎక్కువ మందిని వారి గమ్యాలకు చేరుస్తున్నాయని, తమ కంపెనీ తాజాగా సిఎన్‌జితో నడిచే అధునాతన బస్సులను ఉత్పత్తి చేయడం ప్రారంభించిందనే విషయాన్ని ప్రస్తావించడాన్ని రతన్ టాటా మరచిపోయారని నేను అన్నాను. అందరూ నన్ను మెచ్చుకోలుగా చూడడాన్ని గమనించాను. సరే అటువంటి సమావేశాల్లో సంభాషణలు ఎప్పటి మాదిరిగానే సాధారణ విషయాల మీదకు మళ్లాయి. నేను ప్రస్తావించిన విషయం అంతటితో ముగిసినట్టేనని భావించాను.

నేను పొరపడ్డాను. కొద్దిరోజుల అనంతరం టాటా మోటార్స్ అత్యున్నత స్థాయి అధికారి ఒకరు మా కార్యాలయానికి వచ్చారు. మేము నిర్వహిస్తున్న డీజిల్ వ్యతిరేక ఉద్యమ విషయమై ఆయన వచ్చారేమోనని నేను భావించాను అయితే తాను టాటా మోటార్స్ కార్ల తయారీ విభాగం నుంచి గాక బస్‌ల ఉత్పత్తి విభాగానికి చెందినవాడినని ఆ అధికారి చెప్పారు. రతన్ టాటాకు నేను చెప్పిందేమిటని ఆయన ప్రశ్నించారు. ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించగా తాను ఎందుకు వచ్చిందీ వివరంగా చెప్పారు. ఆ విందు సమావేశంలో నేను చేసిన వ్యాఖ్యలు రతన్ టాటాకు విభ్రమం కలిగించాయట. ఆ తరువాత టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్‌కు ఫోన్ చేశారట (మా కార్యాలయానికి వచ్చింది ఆ అధికారే), తనకు కూడా తెలియకుండా తన కంపెనీలో జరుగుతున్న, సునీతా నారాయణ్ ప్రశంసించిన ఆ ప్రశస్త పని ఏమిటనేది. ఆయనకు తెలియలేదు. ఎట్టకేలకు నా వ్యాఖ్యలను ఆయన అర్థం చేసుకుని మెచ్చుకున్నారు. నా వ్యాఖ్యలు చలనశీలత రూపాంతరీకరణం ప్రజల ప్రయాణ అవసరాలను తీర్చడంలో కార్లు కాకుండా బస్సుల పాత్ర, ప్రాధాన్యం గురించి రతన్ టాటాలో కొత్త ఆలోచనలను రేకెత్తించాయని తెలిసింది.

ఆ గొప్ప మనిషి నుంచి నాకు వ్యక్తిగతంగా లభించిన గుర్తింపు, ప్రశంసలను చెప్పుకోవడానికి నేను ఇది రాయడం లేదు. ఆయనలోని గొప్పదనమేమిటో వివరించడానికే ఇది రాస్తున్నాను. ఇతరులు చెప్పేది ఓర్పుగా వినే శక్తి, ఎంత ఇబ్బందికరమైనవి అయినప్పటికీ విరుద్ధ అభిప్రాయాలు, వైఖరులను అంగీకరించే విశాల దృక్పథమే ఆ గొప్పదనం. కొంత మంది ఇతర పారిశ్రామికవేత్తలతో మా అనుభవాల దృష్ట్యా కూడా నేను ఇది మరీ చెప్పుతున్నాను. తమ ఉత్పత్తుల్లో క్రిమిసంహారక మందులు ఉన్నాయని మేము నిరూపించినప్పుడు రెండు బహుళజాతి కంపెనీలు దౌర్జన్యకరంగా, అసహ్యంగా ప్రతిస్పందించాయి. మా శాస్త్రీయ నిరూపణలను ఆ కంపెనీలు పూర్తిగా కొట్టివేశాయి. తాము తప్పు చేయడమనేది జరగదని ఎందుకంటే తమవి అమెరికాకు చెందిన బహుళజాతి కంపెనీలు అనే దురహంకారాన్ని ప్రదర్శించాయి.

# మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

మొదటిపేజీ తరువాయి

ఆమె వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేస్‌బుక్, గూగుల్ ఎ÷-లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని ఆదేశించింది. ఇంకెప్పుడూ కేటీఆర్ గురించి అడ్డగోలు వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టం చేసింది. మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను న్యూస్ ఛానళ్లు, యూట్యూబ్, సోషల్ మీడియాలో తొలగించాలని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 21కి వాయిదా వేసింది. తన పరువుకు భంగం కలిగేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై రూ.100కోట్లకు కేటీఆర్ దావా వేసిన విషయం తెలిసిందే. గతంలోనూ కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఈ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించింది. అయినప్పటికీ మంత్రి కొండా సురేఖలో ఎలాంటి మార్పు రాలేదు. తన వ్యక్తిత్వ హననం చేసే విధంగా చేసే ఏ ఆరోపణలను సహించేది లేదని ఇప్పటికే కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై తన గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి ఆయన ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. కేసులో కోర్టు తాజా కామెంట్లతో కేటీఆర్ కు బలం చేకూరినట్లయింది. కొండా సురేఖపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో కేటీఆర్ ప్రజాప్రతినిధుల కోర్టులో తన వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. మంత్రి మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీ ప్రతిష్ఠకు గండికొట్టాలనే ఉద్దేశంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. బహిరంగంగా అసభ్య పదజాలాన్ని చదవడం మంచిదికాదని, ఆమె చేసిన వ్యాఖ్యలను పిటిషన్‌లో పేర్కొన్నట్టు విన్నవించారు. కావాలని తనపై నిరాధార ఆరోపణలు చేశారని కేటీఆర్ చెప్పారు. ఆ వ్యాఖ్యలు టీవీ చానళ్లు, సామాజిక మాధ్యమాలు, డిజిటల్ మీడియాలో ప్రసారం అయ్యాయని, ఆ వార్తా కథనాల ద్వారా సాక్షులుగా ఉన్నవారు తీవ్ర కలత చెందారని తెలిపారు. టీవీల్లో, పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో, డిజిజల్ మీడియాలో వచ్చిన వార్తాకథనాలకు సంబంధించిన క్లిప్పింగులను ఫిర్యాదు పత్రానికి జోడించినట్టు వివరించారు.

# హైదరాబాద్‌లో పోలీస్ కుటుంబాల ఆందోళన

మొదటిపేజీ తరువాయి

కానిస్టేబుల్స్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సెక్రటేరియట్ వద్దకు చేరుకోవడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది.గత కొన్నిరోజులుగా జిల్లాల్లో కొనసాగుతున్న బెటాలియన్ పోలీస్ కుటుంబాల ఆందోళనలు హైదరాబాద్‌కు వ్యాపించాయి. బెటాలియన్ పోలీస్ కుంటుంబాల సభ్యులు సచివాలయ ముట్టడికి యత్నించారు. సెక్రటేరియట్ ముందు బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఒకే దగ్గర విధులు నిర్వర్తించేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరితో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఏక్ పోలీస్ హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. తమ కుటుంబ సభ్యుల బాధలను అర్థం చేసుకోవాలన్నారు. కాగా, వారిని అడ్డుకున్న పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అందరి పోలీసుల్లాగే తమ భర్తలు కూడా పరీక్షలు రాసి, ఫిజికల్ టెస్టుల్లో పాసై, 9 నెలలు కఠోర శిక్షణ తీసుకున్నవారేగా వాళ్లకెందుకు మిగతా సివిల్, ఏఆర్ పోలీసుల్లాగా ఒకే చోట డ్యూటీలు వేయరు వాళ్లను కట్టుకున్న పాపానికి మేమేం తప్పు చేశాం అంటూ బాధిత బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు ప్రభుత్వాన్ని నిలదీసారు. 'మా భర్తలు ఏడాదికి మూడు జిల్లాలు తిరగాల్సి వస్తుంది. మేము ఎక్కడ ఉండాలి మా బిడ్డలు ఎక్కడ చదువుకోవాలి చేసేది పోలీసు ఉద్యోగమైనా ఈ తిరుగుడేంది' అని ప్రశ్నించారు. పోలీసు ఉద్యోగం చేస్తున్న తమ భర్తలను తోటి పోలీసులే జీతగాండ్లలాగా చూస్తున్నారని.. పొద్దున్నే పలుగు, పారలతో గడ్డి పీకిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. రాష్ట్రంలో సివిల్, ఏఆర్ పోలీసుల మాదిరిగానే బెటాలియన్ పోలీసులకు వారు కోరుకున్న జిల్లాలో కనీసం 3-5 ఏండ్లు ఒకే చోట పనిచేసే వెసులుబాటు కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. దీని వల్ల పిల్లల చదువులకు అంతరాయం లేకుండా ఉంటుందని, ఉద్యోగభారం తగ్గుతుందని చెబుతున్నారు. గతంలో టీజీఎస్పీ బెటాలియన్లలో పనిచేసే సిబ్బందికి 15 రోజులు డ్యూటీ ఉంటే ఎక్కడో మారుమూల స్టేషన్ నుంచి ఇంటి ప్రయాణానికి ఒకరోజు కేటాయించినా 3 రోజులు కుటుంబంతో గడిపే అవకాశం ఉండేది. ప్రస్తుతం 26 రోజులు డ్యూటీ చేసిన తర్వాత నాలుగు రోజులు సెలవు తీసుకోవాలని నిబంధనను కొత్తగా వచ్చిన ఏడీజీ సంజయ్‌కుమార్ జైన్ తీసుకురావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటామని పోలీసులు చెబుతున్నారు. రాష్ట్రంలో 13 బెటాలియన్స్ ఉన్నాయి. ఒక్కో బెటాలియన్‌లో 1500 మంది చొ ప్పున సిబ్బంది ఉంటారు. జిల్లా హెడ్‌క్వార్టర్‌లో కచ్చితంగా 200 మంది పహారా ఉంటారు. మిగిలిన వారిని ఏ బీ సీ డీ ఈ ఎఫ్ జీ కంపెనీలుగా విభజిస్తారు. ఆయా బెటాలియన్ పరిధిలోని ఒక పోలీస్ స్టేషన్‌లో కనీసం 3 నెలలు డ్యూటీ చేయాల్సి ఉంటుంది. బెటాలియన్ పరిధిలోని అన్ని పీఎస్‌లకు రోటేట్ అవుతుండాలి. దీనిని మార్చేందుకు కేసీఆర్.. 'ఏక్ పోలీస్'ను ప్రవేశపెడదామనుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 26రోజుల డ్యూటీ విధానాన్ని తీసుకొచ్చింది.

# కరెంటే ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది

మొదటిపేజీ తరువాయి

విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి ఈఆర్సీ సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా నియోజకవర్గంలోని సెస్ అనేది చాలా ప్రతిష్టాత్మక సంస్థ అని కేటీఆర్ తెలిపారు. దేశంలో సహకార రంగంలో ఉన్న చాలా తక్కువ విద్యుత్ సంస్థల్లో సెస్ ఒక్కటి అని చెప్పారు. మా నేతృత్వంలోని ఇక్కడి సెస్ పాలక వర్గం బ్రహ్మాండంగా పనిచేస్తోందని అన్నారు. డిస్కంలతో పోల్చితే మా సెస్ పనితీరు 100 శాతం మెరుగు అని గర్వంగా చెబుతున్నా అని అన్నారు. గతంలో సెస్ ను రాష్ట్ర ప్రభుత్వంలోని సంస్థల్లో కలపాలని ప్రయత్నిస్తే ఇక్కడి ప్రాంత వాసులు వ్యతిరేకించారని గుర్తుచేశారు. వ్యవసాయ విద్యుత్‌ను 5 నుంచి 7.5 హెచ్‌పీకి పెంచాలని.. 7.5 హెచ్‌పీకి సబ్సిడీ ఇవ్వాలని కోరారు.గతంలో ఎన్‌పీసీడీఎల్ సగటు ధర నిర్ణయించేదని.. కానీ ఆ తర్వాత బల్క్ సప్లయ్ టారిఫ్ ఆధారంగా నిర్ణయిస్తోందని.. సర్ ఛార్జీ కూడా అమలు చేస్తున్నారని తెలిపారు. సెస్ ను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిపుష్టమైన సబ్సిడీ ఇస్తూ ఎప్పటికప్పుడు ఆ డబ్బు ప్రభుత్వం నుంచి సంస్థకు వచ్చే విధంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత శాసనసభ్యునిగా నేతన్నల సమస్యలు తెలిసిన వ్యక్తిగా మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాడు మనం తీవ్రమైన విద్యుత్ కొరతతో ఉన్నామని కేటీఆర్ అన్నారు. పారిశ్రామికవేత్తలు పవర్ హాలిడేస్ వద్దని ఇందిరా పార్క్ వద్ద ధర్నాలకు దిగిన పరిస్థితి ఉండేదని.. మరోవైపు రైతులు కరెంట్ లేక తీవ్ర నిరాశలో ఉన్న పరిస్థితి ఉందని గుర్తు చేశారు. సిరిసిల్లలో కూడా పవర్ లూమ్ పరిశ్రమ కరెంట్‌తోనే ముడిపడి ఉందన్నారు. ఇక్కడ కూడా కరెంట్ లేక ఎంతో మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి ప్రతి మనిషికి విద్యుత్‌తో విడదీయరాని సంబంధం ఉందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు పదేళ్ల పాటు విద్యుత్ సంస్థలకు స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చిన 10 నెలల్లోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని తెలిపారు. దానికి తోడు ఇప్పుడు కరెంట్ ఛార్జీల వాతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాలకులకు విజన్ ఉంటే.. సంపద పెంచి పేదలకు పంచాలి.. కానీ.. ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపి.. సంపద పెంచుకోవాలనే ఆలోచన చేయటం దుర్మార్గమని అన్నారు. డిస్కమ్ లంటే డిస్టిబ్యూషన్ సంస్థలే తప్ప ఖజానాకు కంట్రిబ్యూషన్ చేసే కంపెనీలు కాదని సూచించారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదు.. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించే రథచక్రమని అన్నారు. విద్యుత్ సంస్థల బలోపేతం కోసం చేసే ఖర్చు భారం కాదని.. అది ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. అదనపు ఆదాయం కోసం.. 18 వేల కోట్ల అదనపు భారం మోపాలన్న కాంగ్రెస్ సర్కారు ఆలోచనే ప్రజా వ్యతిరేకమైనదని విమర్శించారు. విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన చార్జీలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని కోరారు. వివిధ కారణాలు చెప్పి 963 కోట్లు అప్ ఛార్జీలను ప్రజలపై భారం వేయాలనుకోవటం సరికాదని హితవు పలికారు. ఈ ఆర్థిక సంవత్సరానికి కూడా తక్షణం రూ. 12 వందల కోట్లు పెంచుకోవటంతో పాటు డిస్కంలు చేసిన 9 ప్రతిపాదనలు తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్నపుడు పదేళ్ల పాటు రాష్ట్ర ప్రజల మీద ఒక్క రూపాయి భారం వేయలేదని కేటీఆర్ గుర్తుచేశారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్ట్ ఉచితంగా నీళ్లు ఇచ్చినప్పటికీ ఒక్క రూపాయి భారం వేయలేదని అన్నారు. ఇప్పుడు డిస్కంలు చేసిన ప్రతిపాదన పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉందని విమర్శించారు. ఈ ప్రతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. 11కేవీ, 33కేవీ, 220 కేవీ కింద నడిచే పరిశ్రమలకు సంబంధించి అన్నింటిన ఒకే కేటగిరీ లోకి తీసుకురావడం అసంబద్ధమని తెలిపారు. అదానీ ఒక ఫ్యాక్టరీ పెడితే వారికి వర్తించే కేటగిరీనే మా సిరిసిల్లలో సాంచాలు నడిపే పరిశ్రమకు ఉంచాలనుకోవటం హేతుబద్ధమైన నిర్ణయం కాదని అన్నారు. పరిశ్రమలకు సంబంధించి కరెంట్ ను అన్నింటిని ఒకే గాటున కట్టడమంటే సూక్ష్మ చిన్న, మధ్య పరిశ్రమలకు ఉరి వేస్తున్నట్లే అని అన్నారు. ఈ విధమైన కుట్ర చేస్తూ చిన్న పరిశ్రమలకు రాయితీ ఇవ్వకుండా ఉండే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కుంటు పడిందని.. చాలా పరిశ్రమలు తరలిపోతున్నాయని తెలిపారు. ఇంకా ఛార్జీలు పెంచితే పరిశ్రమలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు బెంబేలెత్తేపోతాయని తెలిపారు. కుటీర, చిన్న, పెద్ద పరిశ్రమలను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిస్కంలు చేసిన ప్రతిపాదనలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని అన్నారు.

రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 12 వందల కోట్లు భరించిందని.. ఈ ప్రభుత్వం ఎందుకు భరించదని కేటీఆర్ ప్రశ్నించారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఒత్తిడి తెచ్చినా తాము అంగీకరించలేదని తెలిపారు. 10 హెచ్ పీ వరకు సిరిసిల్ల నేతన్నలకు సబ్సిడీ ఇచ్చామన్నారు. నాయి బ్రహ్మణులు, రజకులకు, ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత విద్యుత్ ఇచ్చే ప్రయత్నం చేశామని తెలిపారు. పదినెలలకే ఎందుకు ఛార్జీలు పెంచే ప్రయత్నం చేస్తున్నారని నిలదీశారు.

## యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

మొదటిపేజీ తరువాయి

దక్షిణ కొరియా క్రీడా వర్సిటీతో పాటు క్రీడా రంగంలో ప్రపంచంలోనే అత్యుత్తమైనదిగా గుర్తింపు పొందిన ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్ యూనివర్సిటీ అనసరిస్తున్న విధానాలపై అధ్యయనం అధికారులకు తెలిపారు. మరో పది రోజుల్లోనే స్పోర్ట్స్ పాలసీకి సంబంధించిన గవర్నింగ్ బాడీని ఖరారు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు సంబంధించిన క్యాలెండర్ ను వెంటనే తయారు చేయాలన్నారు. వచ్చే రెండేళ్లలో నేషనల్ గేమ్స్ కు తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం ఇచ్చేలా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ను సంప్రదించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(క్రీడల) ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి కార్యదర్శి షానవాజ్ ఖాసీం, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రాష్ట్ర క్రీడల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం..

మొదటిపేజీ తరువాయి

మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. పేదల ఇళ్ల కూల్చివేతకు మాత్రమే వ్యతిరేకమని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. పేదల ఇళ్లను కూల్చే దుర్మార్గపు అలోచనను సీఎం రేవంత్ రెడ్డి విరమించుకోవాలని సూచించారు. 'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం.. మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేద ప్రజల ఇళ్లల్లో ఉండేందుకు మేం సిద్ధమే" అన్నారు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించాలని డిమాండ్ చేశారు.మూసీ సుందరీకరణ-పునరుజ్జీవం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను కూల్చుతున్న తీరును వ్యతిరేకిస్తూ.. మూసీ బాధితులకు అండగా నిలిచి వారికి భరోసా కల్పించేందుకు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భాజపా చేపట్టిన మహాధర్నాలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ప్రజల కనీస సౌకర్యాలు ముఖ్యమా.. రూ.లక్షల కోట్లు అప్పు చేసి మూసీ సుందరీకరణ ముఖ్యమో సీఎం తేల్చుకోవాలన్నారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ కట్టాలని సూచించారు. ఈ మహా ధర్నాలో మూసీ బాధితులు, భాజపా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ముఖ్య నేతలు నిరసన తెలిపారు.

# విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను మెరుగుపరచాలి...

## - ఏఐపీఎస్యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్...



**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్25..**
విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను మెరుగుపరచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చార్జీలు చెల్లించాలని ఏఐపిఎస్యు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను ఏఐపీఎస్యూ విద్యార్థి సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం అందించడం లేదని అన్నారు. వారానికి మూడుసార్లు గుడ్లు పెట్టాల్సి వస్తే గుడ్లు పెట్టడం లేదని, వంటలు రుచికరంగా చేయడం లేదని, విద్యార్థులు తెలుపడంతో పలు పాఠశాలలను పరిశీలించి మధ్యాహ్నాం భోజనం నాణ్యతను పరిశీలించడం జరిగిందన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని కార్మికులకు, ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులతో మాట్లాడి తమ సమస్యలను తెలుసుకోవడం జరిగిందని, గత తొమ్మిది నెలల నుండి ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు విడుదల చేయడం లేదని దీంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాల్సిన బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బిల్లులను పెంచాలని, ప్రస్తుతం మార్కెట్లో గుడ్డు 6 రూపాయల 30 పైసలు ఉండగా ప్రభుత్వం కేవలం ఐదు రూపాయలు కేటాయించడం సిగ్గుచేటని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాఠశాల మెస్ బిల్లులు, హాస్టల్ మెస్ బిల్లుల ఏది అయితే నివేదించారో దానిని వెంటనే అమలుపరచాలని నిజామాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దినేష్, రాజు, సాయి కిరణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తరలి వెళ్లిన సిఐటియు కార్మికులు



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 25**
కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం సిఐటియు నాయకులు ఖలీల్ ఆధ్వర్యంలో కార్మికులు హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఖలీల్ మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు కనీస వేతనం 26 వేల రూపాయలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తరలి వెళ్లిన వారిలో సాయిలు, రాజు, శివ, రాజులు, రాజేష్, సాయిలు కార్మికులు తదితరులు తరలి వెళ్లారు.

# విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి.. రాష్ట్ర అధ్యక్షులు ఆనందం



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 25**
ఆర్టీసీ విశ్రాంతఉద్యోగులకు రావలసిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆనందం అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని చైతన్య కాలనీలో విశ్రాంత ఉద్యోగుల సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఆనందం, వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మారావు, ఎస్ ఎల్ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్ 95 పెన్షన్ దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.రావు, పోశెట్టి, అధ్యక్షులు కౌసర్, డివిజన్ కార్యదర్శి శంకర్, పండరి, మహమూద్, మూర్తి ప్రభు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డిజిటల్ రేడియోగ్రఫీ సేవలు





**కబురు న్యూస్,నిజామాబాద్,అక్టోబర్ 25 :**
నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులో రేడియోలాజి సేవలు అందుబాటులోకి వచ్చాయి.అత్యాధున్నత రేడియోలాజి వ్యవస్థను రోటరి జిల్లా గవర్నర్ శరత్ చంద్ర ప్రారంభించారు.జిల్లా జనరల్ ఆసుపత్రిలో శుక్రవారం ప్రారంభ అనంతరం కార్యక్రమంలో రోటరీ గవర్నర్ మాట్లాడుతూ,సమాజ సేవ చేయడమే రోటరీ క్లబ్ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఉత్తర తెలంగాణలోనే నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతాల నుంచి ఎంతోమంది పేద రోగులు చికిత్స నిమిత్తం నిత్యం రావడం జరుగుతుందని అలాంటివారికి రోటరీ క్లబ్ ద్వారా వైద్య సేవలు అందడం సంతోషకరమన్నారు. లక్షల రూపాయలతో ప్రాజెక్టులను ఏర్పరచుకొని ఇలాంటి వ్యవస్థలను రూపొందిస్తే పేద రోగులకు వైద్య సేవలు అందించే ఆసుపత్రి డాక్టర్లు నర్సులు రోటరీ క్లబ్ యొక్క నిజమైన పార్ట్నర్స్ అని అన్నారు. గతంలో కూడా నిజామాబాద్ జి జి హెచ్ కు అనేకరకాలైనటువంటి పరికరాలను ఇతర సామాగ్రిని రోటరీ అందించిందని ఇక్కడే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా కేవలం ఆసుపత్రుల్లోనే కాకుండా పేద ప్రజలకు సాయం అందించే విధంగా రోటి క్లబ్ నిరంతరం కృషి చేస్తుందనిఆయన అన్నారు. తమ అందించిన ఈ పరికరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకున్నప్పుడేతమ అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరంగా బాగుండాలని తమ ముఖ్య ఉద్దేశమని అన్నారు.

**జిజిహెచ్ కు రోటరీ సేవలు అభినందనీయం**

**ఆసుపత్రి సూపరింటేండేంట్ డా.ప్రతిమరాజ్**
ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కొన్ని సంవత్సరాలుగా ముఖ్యంగా కోవిడ్ సమయంలో కూడా రోటరీ క్లబ్ అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆసుపత్రి సూపరింటేండేంట్ డా.ప్రతిమరాజ్ అన్నారు.ఇప్పటివరకు కొన్ని లక్షలు రూపాయలవిలువచేసే సామాగ్రినిజిజిహెచ్ కు అందించడం జరిగిందని,వారు అందించిన సామాగ్రి అలాగే ఇతర వైద్య పరికరాలతో జిజిహెచ్ కు వచ్చే ప్రతి పేద రోగికి వైద్య సేవలను అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షులు విజయరావు, జనరల్ సెక్రెటరీ గంగారెడ్డి, ట్రెజరర్ భరత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పంట దిగుబడి ఎక్కువ వచ్చే విధంగా కృషి చేయాలి... కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 25**
ఇఫ్కో కంపెనీ రైతులు పండించే పంటలు అధిక దిగుబడి వచ్చే విధంగా కంపెనీ కృషి చేసి రైతులు లాభాల బాటలో ఉండే విధంగా తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు. శుక్రవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో ఇఫ్కో ఫర్టిలైజర్స్ కంపెనీ మార్కెటింగ్ డైరెక్టర్ ను కంపెనీ కార్యాలయంలో కలిసి పంటల దిగుబడి పై వారితో చర్చించారు.. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ ఎండి రాములు తదితరులు పాల్గొన్నారు



# చిన్న పత్రికలకు అండగా ఉంటాం

## - అక్రిడిటేషన్ కార్డులు పెంచేందుకు కృషి..

## - టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ..



**కబురు న్యూస్,హైదరాబాద్,అక్టోబర్ 25 :**
చిన్న పత్రికలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ అన్నారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో చిన్న పత్రికల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పత్రికలకు అక్రిడిటేశన్ కార్డులు,అఫ్ గ్రేడ్ విషయంలో ఎదుర్కొంటున్న పలు అంశాలను దృష్టికి తేగా ఆయా సమస్యల పరిష్కారానికి మీడియా అకాడమీ చైర్మన్,అక్రిడిటేశన్ మార్గనిర్దేశకాల ప్రత్యేక కమిటి చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.2018 నుంచి అఫ్ గ్రేడ్ పెండింగ్ ఉన్న విషయంతో పాటు అక్రిడిటేశన్ కార్డులను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఇళ్ళ స్థలాలు,హెల్త్ కార్డుల విషయంలోనూ చిన్న పత్రికలకు సముచిత స్థానం ఉంటుందన్నారు.టియూడబ్ల్యూజే ఐజేయూకు అనుబంధంగా ఉన్న తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ కు ఆయా జిల్లాల్లోని మీడియా అక్రిడిటేశన్ కమిటీల్లోనూ సభ్యులుగా ఉంటారన్నారు.పదేళ్లుగా చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న ఆయా సమస్యల పట్ల తమకు అవగాహన ఉందని, పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లా చిన్న పత్రికల సంఘం నేతలను అభినందించారు.ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు,ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాస్ మాతంగి,యూనియన్ నాయకులు బొమ్మపాల వెంకటయ్య,షేక్ అహ్మద్ అలీ, కొమర్రాజు శ్రీనివాసులు,మక్సుద్ అహ్మద్,కోటగిరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విధులు నుంచి తొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలి... దుబాస్ రాములు



**కబురు న్యూస్ బిచ్కుంద అక్టోబర్ 25**
బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పేషంట్ కేర్, సెక్యూరిటీ శానిటేషన్ ఏడుగురు కార్మికులను విడుదల నుంచి తొలగించడం అన్యాయమని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఎంటర్ప్రైజెస్ సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ గుత్తేదారు కార్మికులను అన్యాయంగా విధుల నుండి తొలగించడం అన్యాయమని, కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని శుక్రవారం బాన్సువాడ కార్మిక శాఖ సహాయ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఇమ్రాన్, విట్టల్, సుభాష్, శ్రద్ధ, బాలమణి తదితరులు పాల్గొన్నారు

# ఆయుదాల వాడకంపై పోలీసుల ఓపెన్ హౌజ్



కబురు న్యూస్, నిజామాబాద్ అక్టోబర్ 25 :
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవముల సందర్భంగా పోలీస్ శాఖ విద్యార్థులకు ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించింది.ఫ్లాగ్ డే ను పురస్కరించుకోని పోలిస్ పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) కోటేశ్వర రావు, విద్యార్థినీలతో కలిసి ఓపేన్ హౌజ్ ను ప్రారంబించారు.ఓపెన్ హౌజ్ కార్యాక్రమంలో కాకతీయ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ,ప్రభుత్వ మెడికల్ కాలేజీ,నిశిత డిగ్రీ మహిళా కాలేజీ విద్యార్థులకు 303 రైఫిల్,ఎస్. ఎల్. ఆర్. ఇన్సాస్,ఎ.కె. 47,9 ఎమ్. ఎమ్ కార్బన్,గ్యాస్ గన్,యాంటి రైడ్ గన్,పిస్టల్,రివాల్వర్,గ్రెనేటు,ఎల్.ఎమ్.జి లాంటి ఆయుదాల వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.నేర పరిశొధనలో పొలిసులు వినియోగించే బాంబు స్క్వాడ్,డాగ్ స్క్వాడ్,కమ్యూనికేషన్స్ విభాగాల గూరించి విద్యార్థులకు వివరించారు.ఈ ఓపెన్ హౌజ్ కార్యాక్రమంలో అదనపు పోలీస్ కమీషనర్ (ఎ.ఆర్) శంకర్ నాయక్,ఆర్మూడ్ రిజర్వు ఎ.సి.పి నాగయ్య,ఫొరెన్సీక్ హెచ్.ఓ.డి డా.నాగమోహన్ రావు,రిజర్వు ఇన్స్పెక్టర్స్ సతీష్ కుమార్, శ్రీనివాస్,తిరుపతి,శేఖర్,ఎన్.ఐ.బి ఇన్స్పెక్టర్ ప్రసాద్, లీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా లు పాల్గోన్నారు.

# సహాయ స్టిక్కర్లను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ అంకిత్



కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,అక్టోబర్ 25 :
గ్రామాలలో మెరుగైన సమాజం కోసం తమ వంతు కృషి చేస్తున్న స్నేహ సొసైటీ చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం హెల్ప్ లైన్ స్టిక్కర్, కరపత్రాలను అదనపు కలెక్టర్ అంకిత్ జీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, స్నేహ సంఘం కార్యదర్శి సిద్దయ్య, భానుప్రియ, సఖి కేంద్రం నిర్వాహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కాసిపేట గని 2 కార్మికులకు తీవ్ర గాయాలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 కబురు న్యూస్,
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సోమ గూడెం ఉదయం కల్వరి చర్చ వద్ద జరిగిన రోర్డ్ ప్రమాదం లో కాసిపేట-2 గనికి చెందిన ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి.గని కార్మికులు సతీష్,శ్రీకాంత్ ఇదరు నైట్ డ్యూటీ ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ఈ ఘటన జరిగిన వెంటనే అక్కడే ఉన్న స్థానికులు,విధులు పూర్తుచేసుకొని వెళ్తున తోటి కార్మికలు గమనించి వారిని వెంటనే అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు కార్మికలు త్వరగా కోలుకోవాలని ఎస్సీసీఎల్ మందమర్రి ఏరియా,బిఎంఎస్ జనరల్ సెక్రెట్రీ గుర్రం ప్రదీప్,బిఎంఎస్ యూనియన్ నాయకులు,గని కార్మికులు తదితరులు కోరుకున్నారు.

# గర్భిణీలు, బాలింతలు శుక్రవారం సభకు హాజరుకావలి

కొత్తపల్లి, అక్టోబర్ 25 కబురు న్యూస్,
కొత్తపల్లి మండలం లోని సీతారాంపూర్ లో శుక్రవారం సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా పిల్లలకు అన్నప్రాసన, అలాగే బర్త్డే కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన కరీంనగర్ అర్బన్ సిడిపిఓ సబితా మాట్లాడుతూ అందరూ మంచి పోషకాహారం తీసుకోవాలని ఆరోగ్య మహిళా ప్రోగ్రాం లో అందరూ పరీక్షలు చేయించుకోవాలని గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కేంద్రాలు వచ్చి భోజనం చేయాలని, ప్రతి శుక్రవారం ఒక ఆదర్శంగా తీసుకుని మహిళలందరూ ఈ సభకు రావాలని మహిళలకు ఏమైనా సమస్యలు ఉన్నా చర్చించుకోవడానికి వీలవుతుందని ఐకెపి మహిళా గ్రూపులో చైతన్యపరిచి అన్ని విషయాలు గ్రూప్ సభ్యులకు వివరించి చెప్పాలని, పోషకాహారం మీద ప్రత్యేక దృష్టి సారించి పిల్లలు తల్లులు అందరూ సమతుల్ ఆహారం తీసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ సమావేశానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు సులోచన, శైలజ, గర్భవతులు తల్లులు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఏ.టీ.సీలలో అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

## – కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్..





కబురు న్యూస్,నిజామాబాద్,అక్టోబర్ 25 :
మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఊతమందించే అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల(ఏటీసీ)ను విద్యార్థినీ విద్యార్థులు,యువతీ,యువకులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా నూతన కోర్సులలో ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన,శిక్షణ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్ కుమార్ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆయా జిల్లాలలో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల భవన నిర్మాణాలు, నూతన కోర్సులలో అడ్మిషన్లకు సంబంధించిన ప్రగతిపై శుక్రవారం ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఏటీసీ భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. వీటి నిర్మాణాలు పూర్తయ్యేంత వరకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాలలో (ఐ.టీ.ఐ)లలో ఏటీసీ కోర్సులను కొనసాగించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే ఐ.టీ.ఐలలో విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని,ఏటీసీ కేంద్రాలకు కేటాయించిన అధునాతన యంత్రసామాగ్రిని అభ్యర్థులకు శిక్షణ అందించేందుకు వినియోగించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ మాట్లాడుతూ, నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లి ఏటీసీ కేంద్రాల నిర్మాణ పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని,ప్రవేశాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్లలో పురోగతి సాధించామని తెలిపారు.వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఏటీసీ కేంద్రాలలో ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్దేశిత కోర్సులలో శిక్షణ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. తొలి విడతగా జిల్లాలోని నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లిలో ఏటీసీ కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ( ఒక సంవత్సరం కాల వ్యవధి) కోర్సు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిషియన్స్ ( ఒక సంవత్సరం), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ ( ఒక సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్-మెకానికల్ (రెండు సంవత్సరాలు), అడ్వాన్స్డ్ సీ.ఎన్.సీ మషీనింగ్ టెక్నీషియన్ (రెండు సంవత్సరాలు), మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్ (రెండు సంవత్సరాలు) కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కోర్సులను పూర్తి చేసుకున్న వారికి వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, ప్రభుత్వరంగ సంస్థల్లోనూ ఉద్యోగాలు పొందేందుకు ఈ అధునాతన కోర్సుల శిక్షణ దోహదపడుతుందని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులలో చేరేందుకు అర్హులని తెలిపారు. ప్రవేశాల కోసం ఆసక్తి గల అభ్యర్థులు నిజామాబాద్ ప్రభుత్వ బాలుర(పాత) ఐ.టీ.ఐ, బోధన్ ప్రభుత్వ ఐ.టీ.ఐ, కమ్మర్పల్లి ప్రభుత్వ ఐ.టీ.ఐలో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఐ.టి.ఐ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి





## – జిల్లా అధికారి జగన్నాథంచారి..



కబురు న్యూస్,నిజామాబాద్,అక్టోబర్ 25 :
గ్రామాల్లో పశు సంపదను పెంపొందించడానికి ఈనెల 25 నుండి 28 వరకు చేపట్టే అఖిలభారత పశుగణన సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా అధికారి జగన్నాథం చారి అన్నారు.శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ అంకిత్ అఖిల భారత పశుగనున్న గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,జిల్లాలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి పశుగణన సర్వే చేపట్టి యాప్ లో నమోదు చేయాలని,పశుగణన ప్రాముఖ్యతపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు.జిల్లాలో 109 మంది ఉద్యోగులు క్షేత్రస్థాయిలో సర్వే చేపడతారని,సర్వే పర్యవేక్షణ కొరకు 23 మంది పర్యవేక్షకులను నియమించడం జరిగిందన్నారు.భారత ప్రభుత్వ రూపొందించిన యాప్ లో ప్రతి కుటుంబం యొక్క పశుగణనను యాప్లో అప్లోడ్ చేయాలని ఆయన అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో పశు గణన అధికారి బసవరెడ్డి,గంగాధరయ్య,భరత్,డాక్టర్ రోహిత్ రెడ్డి,జియోద్దీన్ పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుద్రూర్ పీ.హెచ్.సీ, జెడ్పి హైస్కూల్ ను సందర్శించిన కలెక్టర్









కబురు న్యూస్,నిజామాబాద్,అక్టోబర్ 25 :
రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జెడ్పి హైస్కూల్ లో చేపట్టిన పనులను పరిశీలించి,ఆయా తరగతుల విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన,డిజిటల్ తరగతుల నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలుగు,ఆంగ్ల మాధ్యమాలలో వేర్వేరుగా జరుగుతున్న బోధనా తీరును పరిశీలించారు.విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేలా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులు సులభంగా ఆకళింపు చేసుకునే విధంగా,వారికి అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని హితవు పలికారు.ఈ సందర్భంగా కలెక్టర్ 9 తరగతి గదిని సందర్శించి,విద్యార్థినులకు పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు.ఆయా సబ్జెక్టుల వారీగా వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ,అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఉపాధ్యాయినులకు సూచించారు.పాఠశాలలో ఆరుబయట మధ్యాహ్న భోజనం అన్నం వండుతుండడాన్ని గమనించిన కలెక్టర్ వంట గది ఎందుకు వినియోగించుకోవడం లేదని నిర్వాహకులను ప్రశ్నించారు. విద్యార్థినులకు అందించే భోజనం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని పాఠశాల హెచ్.ఎంను ఆదేశించారు.అంతకుముందు రుద్రూర్ పీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్,అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు.స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు,రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గడిచిన నెలన్నర రోజుల నుండి ఎన్ని డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి,సీజనల్ వ్యాధుల పరిస్థితి ఎలా ఉందని ఆరా తీశారు. పీ.హెచ్.సీ పరిధిలో గత సెప్టెంబర్ నెలలో 7 డెంగ్యూ కేసులు నమోదవగా,ప్రస్తుత అక్టోబర్ మాసంలో ఇప్పటివరకు కేవలం రెండు పాజిటివ్ కేసులు మాత్రమే నమోదయ్యాయని, సీజనల్ వ్యాధుల తీవ్రత కూడా తగ్గుముఖం పట్టిందని వైద్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.అయినప్పటికీ అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.ఆసుపత్రిలోని రిజిస్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్,స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు,పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు ఉన్నారు.

# బోధన్ లో పోలీసుల రక్తదాన శిబిరం...





**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్25..**

బోధన్ లో పోలీసుల రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం బోధన్ పట్టణంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏసీపీ శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడుతూ రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని పేర్కొన్నారు. రక్త దాన



శిబిరానికి పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని కొనియాడుతూ పోలీస్ అమర వీరుల సంస్మరణ స్మారక చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్.హెచ్.ఓ.వెంకట నారాయణ, ఎస్ఐ లు మచ్చేందర్ రెడ్డి, హబీబ్, వంశీ కృష్ణా రెడ్డి, సాయన్న, ఏ.ఎస్.ఐ. గంగాప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు క్రీడలలో విజేతలుగా నిలిచిన వీణవంక ఎం జె పి బాయ్స్ విద్యార్థులు.



**- అభినందించిన ఎం జె పి ప్రిన్సిపాల్ సంపత్..**

**కబురు న్యూస్, ప్రతినిధి, హుజురాబాద్ /వీణవంక, అక్టోబర్ 25.**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం ఎం జె పి బాయ్స్ పాఠశాలలోనిర్వహించిన,ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో అండర్ 17 క్యాటగిరి విభాగంలో కబడ్డీలో వీణవంక మొదటి బహుమతి, షాట్ పుట్ లో ప్రథమ స్థానం, త్రీ కిలోమీటర్స్ రెండు తృతీయ, లాంగ్ జంప్ లో రెండవ స్థానంలో మహాత్మా జ్యోతిబాపూలే వీణవంక స్కూల్ విద్యార్థులను బహుమతులు కైవసం చేసుకున్నారు. ఘన విజయాలకు కారణమైనటువంటి పి ఈ టి ఇమ్మడి భరత్ కుమార్ ను, ఎస్కార్ట్ ఓంకార్ ని, ఎం జె పి ప్రిన్సిపాల్ సంపత్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేదన్నడు....

## సీనియర్ నాయకులు షేక్ జుబేర్

**- నియోజకవర్గంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో జోరు.. ధాన్యం కొనుగోలు బేజారు... షేక్ జుబేర్**

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 25**

రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో చూపించిన శ్రద్ధ రైతుల నుండి ధాన్యం కొనుగోలు శ్రద్ధ ఎందుకు కనబరచడం లేదని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కబురు ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్రంలోనే ధాన్యం పండించడంలో బాన్సువాడ నియోజకవర్గం ముందున్నదని, రాష్ట్రంలోనే మొదట వరి కోతలు ప్రారంభం కావడంతో గత ప్రభుత్వంలో ధాన్యపు కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. నియోజకవర్గంలో వరి కోతలు ప్రారంభమై నేల గడుస్తున్న గ్రామాలలో ధాన్యపు కొనుగోలు కేంద్రాలను కేవలం అలంకారప్రాయంగా ప్రారంభించడంతో, రైతులు తమ ధాన్యాన్ని వర్షాలకు పాడవకుండా ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోతున్న ప్రభుత్వంలో ఉన్న వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కొనుగోలు కేంద్రాల్లో దాన్యపు కొనుగోలును



ఎందుకు చేపట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో వర్ని, మోస్ర, చందూర్, కోటగిరి, బీర్కుర్, బాన్సువాడ, మండలాలలో ధాన్యాపు లారీలు రోజుకు 100 లారీలు కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాలకు తరలుతున్న ప్రభుత్వంలో రైతులను ఆదుకోవాలని చిత్తశుద్ధి కనవడం లేదన్నారు.

**బోనస్ పేరుతో రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం...**

రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు అందిస్తామని చెప్పి రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు విక్రయించిన తర్వాత ఎప్పుడు కొనుగోలు చేసి బోనస్ ధర కల్పిస్తారని షేక్ జుబేర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో రైతులకు రైతు భరోసా, కౌలు రైతులకు సాయం, రైతు రుణమాఫీ పేరిట పథకాలు పెట్టి రైతుల ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు.

**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను గుర్తుతెచ్చుకుంటున్న ప్రజలు...**

గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు పెట్టుబడి సాయం కింద సకాలంలో అందజేసి రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో రైతులు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలను చీకొడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన బాగుందని గుర్తుకు తెచ్చుకుంటున్నారాన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీల పేరుతో రైతులను, ప్రజలను, నిరుద్యోగులను మోసం చేసిందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేపట్టాలని లేనిపక్షంలో రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ తరఫున కల్లాల వద్ద పార్టీ కార్యకర్తలు రైతులతో కలిసి ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

# గురుకుల టీచర్ పోస్టింగ్ లో అవకతవకలు



**కబురు న్యూస్,దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి.**

హైదరాబాద్ బేగంపేటలోని ప్రజా భవన్లో గురుకుల అభ్యర్థులు ఆందోళనకు దిగారు. బ్యాక్ లాగ్ పోస్టులను అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నిరసన తెలిపారు.రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వందలాది మంది అభ్యర్థులు ఈరోజు ఉదయం ప్రజా భవన్ కు చేరుకున్నారు.గురుకుల టీచర్ల పోస్టింగుల్లో నియమ నిబంధనలు పాటించలేదని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేశారు. రూల్స్ పాటించకపోవడం తో భారీగా బ్యాక్ లాగ్ పోస్టులు మిగిలిపోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష రాసి అర్హత ఉన్నా ఉద్యోగాలు రాలేదని చెప్పారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గురుకులాల్లోని ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల ను అర్హులైన అభ్యర్థులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ని విమర్శించే నైతిక హక్కు బి ఆర్ ఎస్ కు లేదు..

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్**



**కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 25.**

తమ తప్పులను కాంగ్రెస్ పైకి నెట్టే యత్నం చేస్తూ,డిస్కమ్లు చార్జీల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలంటూ ఈఆర్సీకి మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డి సోమవారం ఫిర్యాదు చేశారనీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు బి ఆర్ ఎస్ నాయకులకు లేదని,గత ప్రభుత్వం హయాంలో 2022-23 ఆర్థికసంవత్సరంలో 14 శాతం మేర కరెంటు చార్జీలు పెంచి, ప్రజలపై రూ.5,596 కోట్ల భారం మోపిన విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులు గుర్తు చేస్తున్నారు. డొమెస్టిక్ కేటగిరీకి 50 పైసలు, ఇతర కేటగిరీలకు రూపాయి చొప్పున భారం మోపడమే కాక.. కస్టమర్ చార్జీలు కూడా భారీగా పెంచారని చెబుతున్నారు. 50 యూనిట్లలోపు వాడే పేదలపైనా కరుణచూపలేదని, యూనిట్ కు రూ.1.45 నుంచి రూ.1.95 వరకు పెంచి 40 లక్షల మంది పేదలపై అప్పటి బీఆర్ఎ ఎస్ సర్కార్ భారం మోపిందని వివరిస్తున్నారు. 51-100 యూ నిట్లలోపు వినియోగానికి యూనిట్ చార్జీలను రూ.2.60 నుంచిరూ.3,106, 101%-%200 యూనిట్ల వినియోగానికి రూ.4.30 నుంచి రూ.4.80కు పెంచారని.. అలాగే కమర్షియల్, ఇండస్ట్రియల్కు యూనిట్కు రూ.1 పెంచారని గుర్తు చేస్తున్నారు. ఇలా బాకీలుచెల్లించకుండా చార్జీలు పెంచినవాళ్లే.. ఇప్పుడు కేవలం ప్రతిపదనల దేశంలోనే కాంగ్రెస్ సర్కార్ మీద గంగోలుపెడ్తున్న, విద్యుత్ శాఖలో విస్మయం వ్యక్తం అవుతుందన్నారు.

# విలీన గ్రామాల్లో . తాగునీటి సమస్యను పరిష్కరించండి...

**- అమృత్ పథకం కింద తాగునీటి అవసరాల కోసం కరీంనగర్ కు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 149 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోండి**

**- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్...**

**కరీంనగర్ అక్టోబర్ 25 కబురు న్యూస్**

కరీంనగర్ నగరపాలక సంస్థల్లో విలీనమైన గ్రామాల్లో , ప్రస్తుత ఆయా డివిజన్లో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని కోరుతూ ఒకటో డివిజన్ బిజెపి కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థలో విలీనమైన ఆయా డివిజన్లలో తాగునీటి అవసరాలకు సంబంధించి పైపులైన్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారనీ తెలిపారు. కరీంనగర్ పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం , మంచినీటి పైపులైన్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా 149 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు . కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో విలీన గ్రామాలలో, ప్రస్తుత డివిజన్లలో కొత్తగా వాటర్ ట్యాంకులు, ప్రతి వీధిలో కొత్తగా పైప్ లైన్ల పనులను ప్రారంభించాలన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేసి సంవత్సర కాలం కావస్తుందని, , కానీ ఇంతవరకు విలీన గ్రామాలలో మంచినీటి పైపులైన్ పనులనుప్రారంభించలేదన్నారు రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని తాగునీటి అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా మంజూరు అయిన



పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టి , అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయాలన్నారు. వీలిన గ్రామాల్లో , ఆయా డివిజన్ పరిధిలో ప్రజల తాగునీటి కష్టాలు తీర్చుడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ను ఆయన ఈ సందర్భంగా కోరారు.

# రామకోటి కళా నైపుణ్యం అభినందనీయం



**- నంగునూరి సత్యనారాయణ**



**గజ్వేల్ అక్టోబర్ 25, కబురు న్యూస్**

అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా గత 30 సంవత్సరాలనుండి అనేక రకాల చిత్రాలను చిత్రిస్తున్న ప్రముఖ కళాకారుడు రామకోటి రామరాజును సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మహాలక్ష్మి వెంచర్ ప్రాంగణంలో నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ అభయహస్తం మిత్ర బృందం, కిరాణా అసోసియేషన్, లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య సంఘం, స్టీల్ సిమెంట్ అసోసియేషన్, సంఘాల ఆధ్వర్యంలో రామకోటి రామరాజును ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈరోజు సందర్భంగా నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ 30 సంవత్సరాలనుండి ప్రజలను భక్తి మార్గం వైపు పయనించే దిశగా రామకోటి నామాలను లెక్కింపజేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకొని మంచి కళా నైపుణ్యంతో పండుగ, పర్వదినాలలో, దేశ నాయకుల జయంతి, వర్ధంతి చిత్రాలను, మరియు భగవంతుని చిత్రాలను వేలాది చిత్రాలను వేలాది రకాలుగా చిత్రించిన ఘనత రామకోటి రామరాజు కళాకారునికే సొంతం అని కొనియాడారు, అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా నా కళా నైపుణ్యాన్ని గుర్తించి నన్ను సన్మానించిన ఆర్యవైశ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్ది బిక్షపతి, అత్తెల్లి శ్రీనివాస్, దూబకుంట మెట్ రాములు, జగ్గయ్యగారి శ్రీనివాస్, మర్యాల శ్రీనివాస్, అత్తెల్లి కిషన్, దూబకుంట ప్రభాకర్, నంగునూరి వెంకటేశం, కైలాస ప్రశాంత్, అయిత సత్యనారాయణ, నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ, అమర నాగేందర్, అత్తెల్లి రవి, అత్తెల్లి నాగేందర్, మర్యాల భద్రయ్య, యెనిశెట్టి మురళి, చందా వికాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**కబురు న్యూస్,ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 25**



జమ్మికుంట పోలీసులు పెట్రోలింగ్లో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట కు వచ్చేసరికి సుమారు ఉదయం 7:30 కి చేరుకోగా ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 02 బిఈ 9982 అను ట్రాక్టర్ విలాసాగర్ నుండి జమ్మికుంట వైపునకు వస్తుండగా పోలీసు వారు చెక్ చేయగా అనుమతి పత్రాలు చూపమనగా సరైన అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ అయినా గరిగంటి రాజేందర్ r/o విలాసాగర్ అను అతనిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ స్వాధీనపరచుకొని కేసు నమోదు శేషమని పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు

# ఎన్ హెచ్ ఆర్ సి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా వడ్డిక అనిల్ రెడ్డి

- నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



కబురు న్యూస్, ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 25

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ చైర్మన్ స్వప్న. ఎం. ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా జిల్లాలోని ఇల్లంతకుంట మండలానికి చెందిన సామాజిక ఉద్యమకారులు, ఆర్టిఐ కార్యకర్త వడ్డిక అనిల్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులు అందించారు. గతంలో జిల్లా ఇన్చార్జిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనిల్ రెడ్డి సేవలను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధ్యక్షులుగా నియమించామని రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది సుంకనపల్లి రాము తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు వడ్డిక అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం నిజాయితీగా నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సంస్థ బలోపేతం కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని కమిటీలు పూర్తిచేసి పేద ప్రజల పక్షాన సమస్యల పరిష్కారం కోసం ముందుండి కృషి చేస్తామని అన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన జాతీయ, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యులు ఓడేటి చంద్రశేఖర్ రెడ్డి, పాక శ్రీనివాస్ యాదవ్, సదన్న, విలాసాగరం పృథ్వీరాజ్, రాచకొండ కనకయ్య, ఎండి హబీబ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పల్లె రాజు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రాజశేఖర్, కరీంనగర్ టౌన్ అధ్యక్షులు డ్యాగతి హరీష్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు నరికే ఓదెలు, కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి నూనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంతో స్నేహితుని కుమార్తె కు 36వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్...



- ఎస్ఎస్సి 2002 -2003 మిత్ర బృందం..

కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 25.


వీణవంక మండలం ఎలబాక గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మద్దెల రవి, అక్టోబర్15 న అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా, గురువారం మానవత్వంతో చల్లించి పోయిన మిత్రులు, తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి బాల్య మిత్రుడు అకస్మాత్తుగా మరణించడం పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి తమవంతుగా ఆర్థిక తోడ్పాటును అందించాలనే ఉద్దేశంతో పదవ తరగతి 2002-03 మిత్ర బృందం కలిసి తమ వంతుగా 36,000 వేల రూపాయలను మద్దెల రవి కుమార్తె పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఫిక్స్ డిపాజిట్ చేయించి, మిత్రుడి కుటుంబానికి ఆర్థికంగా తోడుగా నిలిచి భరోసా కల్పించారు.

## ప్రజా సంఘాల మండల కన్వీనర్ గా పిల్లి రవి యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక...



- శుభాకాంక్షలు తెలిపిన పలు సంఘాల నాయకులు...

కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 25.



ప్రజా సంఘాల సమన్వయ కమిటీ వీణవంక మండల కరీంనగర్ గా పిల్లి రవి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా జునూతుల జనార్ధన్ రెడ్డి, కండే సదయ్య, మహంకాళి కొమురయ్య, మద్రి రవీందర్, కాల్వ సమ్మయ్య, కే ఆశీర్వాదం, ఇజిగిరి సుధాకర్, పోతరవెన రవి, దాసరపు వెంకటేష్, వరికోలు కృష్ణలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో కన్వీనర్ గా ఎన్నుకున్న ప్రజాసంఘాల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మించి హక్కులు సాధించుకుంటామని అన్నారు. మండలంలోని ప్రజా సమస్యలను గుర్తించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

# విద్యార్థి భవిష్యత్తుకు ఉపాధ్యాయుడు తో పాటు తల్లిదండ్రుల బాధ్యత కీలకం...

- వీణవంక ఎం జె పి బాయ్స్ ప్రిన్సిపాల్ సంపత్...





కబురు న్యూస్, హుజురాబాద్/వీణవంక, అక్టోబర్ 25.

వీణవంక ఎం జె పి బాయ్స్ పాఠశాల, మండలంలో పాఠశాలకు కావలసిన భవనాలు లేని కారణంగా, హుజురాబాద్ పట్టణంలో గత కొన్ని ఏండ్లుగా అద్దె భవనాలలో పాఠశాల నడుస్తుంది. వీణవంక ఎం జె పి బాయ్స్ పాఠశాలలో శుక్రవారం ఆరవ, ఏడవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎం జె పి ప్రిన్సిపాల్ సంపత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఎఫ్ 1, ఎఫ్2, ఎస్ 1 పరీక్ష మూల్యాంకాలను సంబంధించిన ప్రోగ్రెస్ కార్డుల ను అందజేశారు. ఈ సమావేశంలో విద్యార్థుల ఉద్దేశించి ప్రిన్సిపాల్ సంపత్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి భవిష్యత్తు ఉపాధ్యాయుడితో పాటుగా పాటుగా, తల్లిదండ్రుల కీలకపాత్ర ఉంటుందని, రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ స్థాయిలో మన పాఠశాల నడుస్తుందని, క్రీడలలో ఉన్నత స్థానం నిలుస్తుందని, ఎం జె పి లో చదివే పిల్లలు అందరూ పేదవారి ఉన్నారని, విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల సహాయకారాలు అందించాలన్నారు. ప్రతి తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల, వారి చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు విద్యలో మరింత రాణించడానికి, సంబంధిత సబ్జెక్టు కలిగిన ఉపాధ్యాయుని సూచనలు తీసుకొని, విద్యార్థుల విద్యాభివృద్ధికి బంగారు బాటలు వేయాలని కోరారు. అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల కంటే విద్యాభివృద్ధిలో గురువుల పాత్ర కీలకమని, ప్రతి విద్యార్థి అభివృద్ధి వెనుక ఒక గురువు ఉంటాడని, పాఠశాలలోని 450 విద్యార్థులను నిత్యం కంటికి రెప్పలా చూసుకుంటున్న, ప్రిన్సిపాల్ కి, పాఠశాల ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం జె పి ప్రిన్సిపాల్ సంపత్, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ జగన్, హౌస్ మాస్టర్లు సురేష్, శివప్రసాద్, సర్దార్, శ్వేత, ఉపాధ్యాయులు అనుష, అంజయ్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను పరిశీలించిన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పోలీస్ శాఖ వారితో రివ్యూ మీటింగ్



కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.

25.10.2024 నాడు మెదక్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారి శ్రీ ఉదయ్ కుమార్ రెడ్డి నర్సాపూర్ సర్కిల్ ఆఫీసు లో, నర్సాపూర్ , కౌడిపల్లి, శివ్వంపేట్ మరియు చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్ ల కు సంబందించిన నేర రివ్యూ మీటింగ్ ని తీసుకున్నారు. మీటింగ్ లో పోలీస్ ఉన్నతాధికారి గారు పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తీసుకొని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని, సీసీ కెమెరాలను అన్ని రద్దీ ప్రాంతాలలో, సంస్థలలో ఉండాలని ఆదేశించినారు. 100 కాల్ ల పై ప్రత్యేక దృష్టి సారించాలని, 100 కాల్ వచ్చిన వెంటనే ఇన్ టైమ్ లో చేరుకోవాలి అని తెలిపినారు. రోడ్డు ప్రమాదాలు, ఆస్తి సంబధిత నెరా లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించినారు. ప్రజల లో సైబర్ ఆవేర్ నెస్ ప్రోగ్రామ్ లు నిర్వహించాలని ఆదేశించినారు. తూప్రాన్ డిఎస్పి వెంకట రెడ్డి , నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి నర్సాపూర్ , కౌడిపల్లి, శివ్వంపేట్ మరియు చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్లలు పాల్గొన్నారు

## నేడు 25, అక్టోబర్ సాలూరు రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా

# ఆ మహనీయుని సంగీత రాగేశ్వరీయం...

- తెలంగాణ కార్తీక్ గౌడ్ గ్రూప్ అడ్మిన్ జైశ్రీరామ్

కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి.




ప్రముఖ సంగీత దర్శకుడు సాలూరు రాజేశ్వరరావు శతజయంతి జరిగిన మూడు సంవత్సరాల తర్వాత వారిని మరల మరల స్మరించుకుంటూ అందిస్తున్న వర్ధంతి వ్యాసమిది. అందరి సంగీత దర్శకుల వ్యవహార శైలి ఒకటిగా వుంటే రాజేశ్వరరావు శైలి తద్భిన్నంగా, వినూత్నంగా వుండి, అందరి దృష్టిని ఆకర్షించేది. ఆత్మాభిమానానికి రాజేశ్వరరావు ఇచ్చిన విలువ ధనార్జనకు ఇవ్వలేదంటే ఆశ్చర్యం వేస్తుంది. తను నమ్మిన సిద్ధాంతాన్ని ఏనాడూ సడలించని మనస్తత్వం రాజేశ్వరరావుకు సొంతం. పాటనుబట్టి వాద్యాలనిర్ణయం జరగాలే తప్ప వున్నాయికదా వాద్యాలు వాడుకుందాం అనే భావన ఎప్పుడూ ఆయన దరిచేరనీయ లేదు. జానపద, సాంఘిక చిత్రాల పాటలకు ఎన్ని వాయిద్యాలు వుండాలి, పాశ్చాత్య ధోరణి పాటకైతే ఎన్ని వాయిద్యాలు వుండాలి అనే ఖచ్చితమైన లెఖ?లు రాజేశ్వరరావు దగ్గర వుండేవి. జానపద పాటలకు ఫ్లూటు, డప్పులు, జముకు, డోలక్, క్లారినెట్, పంజా, షెహనాయి వంటి వాద్యపరికరాలను రాజేశ్వరరావు వాడేవారు. వెస్టన్ పాటలకు యాభైకి పైగా వయొలిన్లు వాడిన సందర్భాలు రాజేశ్వరరావు కు కోకొల్లలు. చంద్రలేఖ సినిమాలో సేల్లోలు, హేమాండ్ ఆర్గాన్, ఎలెక్ట్రిక్ గిటార్, ట్రంపెట్లు, ట్రోంబోన్, సింతసైజర్, జిప్సీలు వాడే వాద్య పరికరాలు వుపయోగించి ఒక నూతన ఒరవడి సృష్టించిన ఆ మహనీయుని గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందాం.

### బాల రసాల సాలూరు...

సాలూరు రాజేశ్వరరావు అక్టోబరు 12, 1921 న విజయనగరం జిల్లా సాలూరుకు దగ్గరలో వుండే శివరామపురం లో జన్మించారు. మంగమ్మ, సన్యాసిరాజు ఆయన తల్లిదండ్రులు. తండ్రి మంచి కవి, మృదంగ విద్వాంసుడు. విజయనగరం రాజాస్థానంలో పనిచేసేవారు. ఆయన వాయులీన విద్వాంసులు ద్వారం వెంకటస్వామి నాయుడు కచేరీలకు మృదంగం వాయించేవారు. రాజేశ్వరరావు కు చిన్నతనం నుంచే సంగీతం మీద ఆసక్తి వుండేది. హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణ దాసు కార్యక్రమాలకు రాజేశ్వరరావు క్రమం తప్పకుండా వెళ్ళేవారు. ఆయనవద్ద హరికథలు చెప్పడంలో శిక్షణ తీసుకొని అప్పుడప్పుడు పెళ్లి పందిళ్ళలో సరదాగా హరికథలు చెప్పేవారు. ద్వారం వారి శిష్యరికంలో త్యాగరాయ కృతులు, వర్ణాలు నేర్చుకున్నారు. నవమి ఉత్సవాలకు ఈ బాలరాజేశ్వరరావు పల్లెటూర్లలో హరికథా కాలక్షేపం చేసేవారు. విశాఖపట్నంలో రాజేశ్వరరావు తన సోదరుడు హనుమంతరావుతో కలిసి కచేరి చేస్తుండగా వైణిక విద్వాంసులు సంగమేశ్వర శాస్త్రి వీరికి బంగారు పతకం బహూకరించారు. అప్పుడే హచ్చిన్స్ రికార్డింగ్ కంపెనీ వారు కొత్త గాయకుల అన్వేషణలో విజయనగరానికి వచ్చి రాజేశ్వరరావు ప్రతిభను గుర్తించి బెంగుళూరు తీసుకెళ్ళి భగవద్గీత తోబాటు కొన్ని పాటలు పాడించి రికార్డు చేశారు. వేల్ పిక్చర్స్ వారు 1934 లో 'శ్రీకృష్ణలీలలు' సినిమా తీసేందుకు ప్రయత్నాలు జరుపుతున్న తరుణంలో గూడవల్లి రామబ్రహ్మం, పి.వి. దాసు బెంగుళూరులో రాజేశ్వరరావు రికార్డులు విని అతనికి శ్రీకృష్ణుడు వేషాన్ని ఖరారు చేశారు. అలా పన్నెండేళ్ళ వయసులో బెరుకు లేకుండా రాజేశ్వరరావు ఆ చిత్రంలో నటించారు. సినిమా 1935న నవంబరు 23న విడుదలై విజయ దుందుభి మ్రోగించింది. ఆరోజుల్లో 'శ్రీకృష్ణలీలలు' సినిమా ప్రచారంలో భాగంగా కరపత్రాలు విసరడానికి హెలికాప్టర్ ని వినియోగించడం గొప్పగా చెప్పుకున్నారు. తరవాతి సంవత్సరం వేల్ పిక్చర్స్ వారు 'మాయాబజార్' చిత్రాన్ని నిర్మించారు. అందులో రాజేశ్వరరావు అభిమన్యుడి వేషం వేశారు. తరవాత న్యూ థియేటర్స్ వారు 'కీచక వధ' సినిమా నిర్మిస్తూ అందులో ఉత్తరుడుగా నటించేందుకు రాజేశ్వరరావు ను ఎంపికచేసి కలకత్తా తీసుకెళ్ళారు. అక్కడ రాజేశ్వరరావుకు కె. ఎల్. సైగల్, పంకజ్ మల్లిక్ వంటి సంగీతకారులతో పరిచయమైంది. వారి సహవాస ఫలితంగా రాజేశ్వరరావు కు హిందుస్తానీ సంగీతం మీద ఆసక్తి పెరిగి ఉస్తాద్ ఫయాజ్ ఖాన్ వద్ద ఆ సంగీతపు మెళకువలు ఆపోశన పట్టారు. మరోవైపు హార్మోనియం, సుర్ బహార్, సితార్ వంటి సంగీత పరికరాలను ఉపయోగించడం నేర్చుకున్నారు. న్యూ థియేటర్స్ కు చెందిన ఆర్.సి. బోరల్, పంకజ్ మల్లిక్ వద్ద ఆర్కెస్ట్రా ఎలా కండక్ట్ చేయాలో అభ్యసించారు. వాద్యపరికరాలను కలిపి రాగాలను సృష్టించడం వంటి మెలకువలన్నీ రాజేశ్వరరావు వారి దగ్గరే నేర్చుకున్నారు. ఆ మెలకువలు అవగతమయ్యాక సంగీత దర్శకత్వం నెరపాలనే కోరిక పెంచుకున్నారు. మద్రాసు తిరిగి వచ్చాక సంగీత దర్శకుడు జయరామయ్యర్ వద్ద సహాయకుడిగా చేరి 'విష్ణులీల' అనే తమిళ సినిమాకు పనిచేశారు.

## కల్వచర్లలో డీఎల్పీఓ పర్యటన:

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రామగిరి: అక్టోబర్ 25: కబురు న్యూస్,



రామగిరి మండలం కల్వచెర్ల గ్రామంలో మంథని డీఎల్పీఓ కొమ్మెర.సతీష్ శుక్రవారం పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వాహన సరిగ్గా ఉండాలని ఆదేశించారు. గ్రామంలోని కంపోస్ట్ ఎరువు కొరకు నిర్మించిన సెగ్రేషన్ షెడ్డు పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. నవంబర్ నెల ఆఖరిలోగా ఇంటి పన్ను వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్సులు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించారు.

# ఐకెపి సెంటర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

● మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి



**గంభీరావుపేట అక్టోబర్ 25 కబురు న్యూస్,**
గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో శుక్రవారం రోజున ఏఎంసి చైర్మన్ కొమిరిశెట్టి విజయ, వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్మించిన కొనుగోలు సెంటర్లకు అమ్ముకొని లబ్ధి పొందాలని రైతులకు సూచించారు, రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి సరైన మద్దతు ధర కల్పిస్తోంది అని సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుంది కాబట్టి దళారులకు అమ్మవద్దని రైతులకు విన్నవించారు, ఒక బస్తా తూకం 40 కిలోల 600 గ్రాములు తూకం వేయడం జరుగుతుంది అని రైతులకు తెలిపారు, ఈ సందర్భంగా గ్రామస్తులు రైతులు, నాయకులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమురిశెట్టి విజయ తిరుపతి కి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో
ఏ ఎం సి డైరెక్టర్లు గెరుగంటి రాజనర్సు, సింగల్ విండో డైరెక్టర్లు పురం రాజేశ్వరరావు, మల్యాల రాజ్వీర్, ఏఎంసీ డైరెక్టర్ లుభూక్య విటల్, కొత్తపెల్లి బాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి నర్సింలు ఉపాధ్యక్షులు రాగుల మహేందర్ జిల్లా నాయకులు తిరుపతి గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ (గౌరి) శంకర్, సీనియర్ నాయకులు రాజబోయిన లచ్చయ్య, చింతల రవెందర్, కూడెల్లి లక్ష్మణ్, గోపాల్ ,మల్లయ్య చంద్రం లింగం నాగయ్య సత్యం రాజు బాలకిషన్ దేవరాజు, తో పాటు రైతులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ వ్యవస్థాపకులు మల్లారెడ్డి గారి 22వ వర్థంతి సందర్భంగా డీజే అసోసియేట్ అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన



**కబురు న్యూస్, :సంగారెడ్డి జిల్లా: బ్యూరో గోపాలకృష్ణ:**
మల్లారెడ్డి గారికి ఘన నివాళులు బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ కాలనీ వ్యవస్థాపకులు, మాజీ వార్డు సభ్యులు స్వర్గీయ మల్లారెడ్డి గారి 22 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. మల్లారెడ్డి గారి కుమారుడు మాజీ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లారం యాదిరెడ్డి , మల్లారెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి గారి అభిమానులు, కార్యకర్తలు మాట్లాడుతూ బొల్లారం అభివృద్ధి లో ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. డిజైర్ సొసైటీ లో అనాథ పిల్లలు కు అన్నదానం చేయడం జరిగిందీ.



ఈరోజు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నివాసంలో మా చిన్న కుమార్తె డాక్టర్ నికిత రెడ్డి డాక్టర్ అవినాష్ రెడ్డి గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించగలరని కోరుతూ పెళ్లి పత్రికను ఇవ్వడం జరిగింది..

# చింతపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

● మీట్ యువర్ ఎస్పి కార్యక్రమంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పి

● సుదూర ప్రాంతాల ప్రజలకు మండల స్థాయిలోనే పరిష్కరించే దిశగా చర్యలు.





**సిద్దిపేట్. కబురు న్యూస్,వార్త అక్టోబర్ 25**
దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని చింతపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిసరాలు, స్థితిగతులు గురించి యస్ఐ గారిని అడిగి తెలుసుకుని, రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరిచి బాధితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పనిచేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగు న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కలగజేసేల పని చేయాలని,అప్పుడే ప్రజలలో పోలీస్ శాఖ పైన నమ్మకం కలుగుతుంది అన్నారు.అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మింస్తున్న పోలీసు స్టేషన్ పనులను పరిశీలించి నాణ్యతతో త్వరితగతిన ముగించాలని అన్నారు.అనంతరం పోలీసు స్టేషన్లో నిర్వహించిన మీట్ యువర్ ఎస్పి కార్యక్రమానికి మండల పోలీసు స్టేషన్ పరిధిలోని విశేష స్పందన వచ్చింది.జిల్లా ఎస్పి పిర్యాదారులతో వారి సమస్యల పట్ల ముఖాముఖి మాట్లాడి, పరిశీలించి సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాల్లోని ప్రజలు జిల్లా కేంద్రానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని దీని కొరకు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిస్కరించుటయే ధ్యేయంగా ఈ యొక్క ప్రోగాం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్లో మీట్ యువర్ ఎస్పి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి గారి వెంట దేవరకొండ డి.యస్.పి గిరిబాబు, సి.ఐ నవీన్ కుమార్, యస్.ఐ యాదయ్య మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# సొసైటీ పర్సన్ ఇన్చార్జిల నియామకం రద్దు హైకోర్టు తీర్పు

**కబురు న్యూస్, భిక్నూర్ అక్టోబర్ 25**
మండల కేంద్రంలోని బస్సాపూర్ కాసాపూర్ సొసైటీ పర్సన్ ఇంచార్జ్ ల నియామకం రద్దు చేస్తున్నట్లు హైకోర్టు తీర్పు నివ్వడం జరిగింది బస్వాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ మద్ది స్వామి తెలిపారు సొసైటీ చైర్మన్ కిష్టా గౌడ్ పై సొసైటీ డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టగా ఇటీవల సోసైటీ పర్సన్ ఇంచార్జ్గా మల్లారెడ్డి కిష్ట గౌడ్ బాధ్యతలు స్వీకరించారు దీంతో మాజీ సొసైటీ డైరెక్టర్లు హైకోర్టుని ఆశ్రయించారు వారి యొక్క నియమాకాలు రద్దు చేసినట్లు హైకోర్టు తీర్పునిచ్చారు తీర్పు పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు



# ప్రజలు స్వచ్ఛందంగానే ఇంటి పన్ను, నల్ల పనులు చెల్లిస్తున్నారు

● పంచాయితీ కార్యదర్శి ఏం శ్వేత ఆత్మకూర్


**కబురు న్యూస్, ఆత్మకూర్ మండల్ రిపోర్టర్ న్యూస్ 26**
గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు స్వచ్ఛందంగానే ఇంటి పన్ను నల్ల పన్నులు చెల్లిస్తున్నారని పంచాయతీ కార్యదర్శి ఎం శ్వేతా అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తీసుకునే ఆసరా పింఛన్ నుంచి స్వచ్ఛందంగా చెల్లిస్తున్నారు తప్ప ఎవరిని ఇబ్బంది పెట్టడం లేదన్నారు. ప్రభుత్వ ఆదేశాలనుసారం గ్రామంలోని ప్రజలు చెల్లించే ఇంటి నల్ల పన్ను తోనే గ్రామ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పచ్చదనము పరిశుభ్రత, కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల నుండి పన్నులు వస్తేనే సిబ్బంది జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సకాలంలో జీతం అందించడం వల్ల రెట్టింపు ఉత్సాహముతో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే మా లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నామని గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం శ్వేత అన్నారు.



# వింధ్య ఆర్గానిక్స్ పరిశ్రమ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం

**కబురు న్యూస్, బొల్లారం ప్రతినిధి అక్టోబర్ 25**
బొల్లారం పారిశ్రామిక వాడాలోని వింధ్య ఆర్గానిక్ పరిశ్రమ కార్మికులకు వేతన ఒప్పందం కుదిరింది. పరిశ్రమ యాజమాన్యంతో చర్చించిన అనంతరం





10,100/- రూపాయల వేతన ఒప్పందాన్ని అమలు పరుస్తూ రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి గారు ఈ మేరకు శుక్రవారం కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ సమక్షంలో ఒప్పంద పత్రాలను కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల తరపున సహకరించిన అధికారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్మికుల శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తానని వరప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ భాస్కర్ రావు , వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ , సతీష్ , శంకర్ కృష్ణమోహన్ మల్లిఖార్జున మహేష్ మండల్ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ట్రైని ఐఏఎస్ పర్యటన.....



**కబురు న్యూస్, మెదక్ జిల్లా 25 ప్రతినిధి**
మెదక్ జిల్లా తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో ట్రైనీ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్లు మున్సిపల్ కార్యాలయాన్ని, తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ కమిషనర్ కాజా మొయిజుద్దీన్ గార్ల ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కి పరిచయ పరచుకొవడం జరిగింది. తదనంతరం 5 టీములుగా ఏర్పడి టీం సానిటేషన్ స్వచ్ఛభారత్ ఆక్టివిటీస్ డోర్ టు డోర్ కలెక్షన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఆక్టివిటీస్ ఓడిఎఫ్ మరియు జిఎఫ్సి కు సంబంధించిన వివరాల పై ఆరా తీయడం జరిగింది,2వ కార్యాలయ వివరాలను అనగా ఇన్వర్డ్ మరియు అవుట్ వర్డ్ యాక్టివిటీస్ మరియు బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు మరియు మెప్మా యాక్టివిటీస్ వివరాలను తెలుసుకోవడం జరిగింది.3వ టీం పాఠశాలలను సందర్శించి విద్య నాణ్యత గురించి తెలుసుకోవడం జరిగింది.4వ టీం స్లం అనాలసిస్ ,వివిధ వార్డులలో పర్యటిస్తూ ప్రజల జీవనశైలిని గురించి వివరాలు తెలుసుకోవడం జరిగింది. మరియు వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీయడం జరిగింది. 5వ టీం గవర్నమెంట్ హాస్పిటల్ ను సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను నాణ్యత ల గురించి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ అమర్ సింగ్ ఆస్పత్రి సిబ్బంది మున్సిపల్ పాలకవర్గం సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి ఎస్సై జె శివకుమార్

**గంభీరావుపేట అక్టోబర్ 25 కబురు న్యూస్, ప్రతినిధి**
గంభీరావుపేట మండల ఎస్సై జె శివకుమార్ శుక్రవారం రోజున మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల దినోత్సవం లో భాగంగా, శనివారం రోజున ఉదయం 9 గంటలకు సిరిసిల్లలోని పద్మనాయక కళ్యాణ మండపంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఉన్నందున గంభీరావుపేట మండలానికి చెందిన ప్రజలు అందరూ స్వచ్ఛందంగా మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఐ ప్రజలను కోరారు.




# సూపర్ స్టార్ ఫ్యాన్స్ కి క్రేజీ న్యూస్..

## SSMB 29 షూటింగ్ ప్రాసెస్‌ని రివర్స్ చేసిన డైరెక్టర్ రాజమౌళి

కబురు సినిమా అక్టోబర్ 25..

టాలీవుడ్ సినీ చరిత్రలో అపజయం లేని డైరెక్టర్ ల గా చెరగని ముద్ర వేశారు దర్శక ధీరుడు రాజమౌళి అలాగే ప్రతి ఒక్కరి కలల రాజకుమారుడిగా గుర్తింపు పొందారు మహేష్ బాబు . దీంతో వీరిద్దరి SSMB 29 ప్రాజెక్ట్ పై చిన్న న్యూస్ తెలిసిన చాలు..అది మాకు ఎంతో సంతోషం అంటూ సినీ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఓ క్రేజీ న్యూస్ బయటికి వచ్చింది. అదేంటనేది వివరాల్లోకి వెళితే.. సహజంగా రాజమౌళి ఓ సినిమా తెరకెక్కిస్తున్నారంటే నాలుగు లేదా ఐదు సంవత్సరాల అయినా పడుతుందనే విషయం తెలిసిందే. అలానే ప్రభాస్ అతి ముఖ్యమైన తన ఐదేళ్ల కాలాన్ని బాహుబలి మూవీకి అంకితం చేసి వరల్డ్ వైడ్ గా గుర్తింపు పొందాడు. ఇలా రాజమౌళి ఓ సినిమా తీశాడంటే..తనతో పాటు ఆ హీరోలను ప్రపంచస్థాయికి తీసుకెళ్తాడు. అయితే.. తెరకెక్కించే సినిమాలకు చాలా టైం వెచ్చిస్తాడని కూడా టాక్ ఉంది.ఈ క్రమంలో మహేష్ చేసే సినిమాకు కూడా ఓ నాలుగేళ్ల కాలం పట్టకతప్పదు. ఇక మహేష్ నెక్ట్స్ మూవీ చేయాలంటే టైం పడుతుందని సూపర్ స్టార్ ఫ్యాన్స్ కాస్తా ఆందోళనలో ఉన్నారు..అదే టైంలో దర్శకధీరుడితో సినిమా అంటూ అంచనాలతో ఉన్నారు. ఐతే.. ఇప్పుడు ఆ ఆందోళన ఏ మాత్రం అవసరం లేదని న్యూస్ బయటికొచ్చింది.మహేష్ బాబు సినిమా కోసం షూటింగ్ ప్రాసెస్‌ని డైరెక్టర్ రాజమౌళి రివర్స్ చేసాడట. ఈసారి





ముందు విజువల్ ఎఫెక్ట్స్ పూర్తి చేసి.. తర్వాత షూటింగ్ మొదలుపెట్టనున్నారట రాజమౌళి. కాగా ఇప్పటికే 40శాతం వీఎఫ్ఎక్స్ వర్క్ కూడా పూర్తయిందని టాక్. దీన్ని బట్టి ఈ సినిమా రాజమౌళి గత చిత్రాల్లా కాకుండా.. త్వరగానే పూర్తయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. దాంతో సూపర్ ఫ్యాన్స్ కు ఇంకేం కావాలి.కాగా ఇటీవలే రాజమౌళి తనయుడు ఎస్ ఎస్ కార్తికేయ రాజమౌళి ఫారెస్ట్ మధ్యలో జీప్ లో కూర్చొని ప్రయాణం చేస్తోన్న వీడియోని.. షూట్ చేసి ఇన్ స్టా స్టోరీలో షేర్ చేశారు కూడా. ఇక త్వరలో ఈ ప్రాజెక్ట్ నుంచి మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# ఓ 'గ్యాంగ్‌స్టర్' కథ




చంద్రశేఖర్ రాథోడ్ కథానాయకుడిగా నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'గ్యాంగ్‌స్టర్'. కశ్వీ కాంచన్ కథానాయిక. అభినవ్ జనక్, అడ్ల సతీశ్‌కుమార్, సూర్య నారాయణ ఇతర పాత్రల్ని పోషించారు. ఈ చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విడుదలకి ముందస్తు వేడుకని నిర్వహించారు. కథానాయకుడు ఆకాశ్ పూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కథానాయకుడు, దర్శకనిర్మాత చంద్రశేఖర్ రాథోడ్ మాట్లాడుతూ "వాణిజ్య హంగులతో రూపొందిన ఓ గ్యాంగ్‌స్టర్ కథ ఇది. అందరినీ అలరించేలా ఉంటుంది. సినిమా తీయడం, హీరోగా నటించడం నా కల. ఈ చిత్రంతో ఆ కల నిజమైనందుకు ఆనందంగా ఉంది" అన్నారు. ఆకాశ్ పూరి మాట్లాడుతూ "చంద్రశేఖర్ రాథోడ్ అన్నీ తానై ఈ సినిమాని తీశారు. ఆయనతో సినిమా చేయడానికి నేను సిద్ధం. ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ఉంది. ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతార"న్నారు.

# వైజాగ్‌లో భారీ యాక్షన్

కబురు సినిమా అక్టోబర్ 25..


కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోంది. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సయీ మంజ్రేకర్ కథానాయిక. విజయశాంతి, సోహైల్ ఖాన్, శ్రీకాంత్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ప్రస్తుతం వైజాగ్‌లో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకుంది. దాదాపు 15రోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు విజయశాంతి, శ్రీకాంత్, సయీ తదితరులపై కీలక



సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో కల్యాణ్‌రామ్ మునుపెన్నడూ చూడనంత శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమాకి సంగీతం: అజనీశ్ లోక్‌నాథ్, ఛాయాగ్రహణం: రామ్ ప్రసాద్.

# వారంతా క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తా

కబురు సినిమా అక్టోబర్ 25..



శివ కార్తికేయన్ హీరోగా నటించిన తాజా చిత్రం 'అమరన్' . రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఇది రూపొందింది. ఉగ్రదాడిలో అమరుడైన మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవితాధారంగా తెరకెక్కిన ఈ సినిమా ఈనెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇందులో శివ కార్తికేయన్ ముకుంద్ పాత్రలో కనిపించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మిలటరీ అధికారులతో గడిపిన రోజులను గుర్తుచేసుకున్నారు."ఈ సినిమా కోసం కొందరు మిలటరీ అధికారులతో గడిపాను. వారంతా తమ కుటుంబాలకు దూరంగా ఉండి ఎంత కష్టపడుతున్నారో వివరించారు. ఈ సినిమాలో రాష్ట్రీయ రైఫిల్ దళాన్ని చూపించాం. వారు మిషన్‌కు వెళ్లేవారు. ఒక రోజు నేను అక్కడ ఉన్నప్పుడే ఇంటెలిజెన్స్ సమాచారం అందుకొని మిషన్‌కు వెళ్లారు. వాళ్లతో కొన్ని రోజులు గడిపిన కారణంగా.. ఆ మిషన్‌కు వెళ్లినవారంతా క్షేమంగా తిరిగి రావాలని కోరుకున్నా. వాళ్లు క్షేమంగా ఉండాలని రోజూ ప్రార్థిస్తాను. వారు వచ్చాక ఒక అధికారి మరణించినట్లు చెప్పారు. ఒక రాత్రి వాళ్లను ఎంత ప్రభావితం చేసిందో వివరించారు. రాష్ట్రీయ రైఫిల్‌లోని అధికారులంతా మానసికంగా ఎంతో దృఢంగా ఉన్నారు. వారు ఎప్పుడు మిషన్‌కు వెళ్తారో.. వెళ్లిన వారిలో ఎవరు తిరిగి వస్తారో తెలియదు" అన్నారు.ఈ సినిమా కోసం తన లుక్స్‌ను మార్చుకున్నట్లు శివ కార్తికేయన్ తెలిపారు. 'ఇందులో నేను కాలేజీ రోజుల్లో కెప్టెన్‌గా, మేజర్‌గా రెండు రకాలుగా కనిపిస్తా. ముకుంద్ సర్ ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో పనిచేసినప్పుడు, మేజర్‌గా చేసినప్పుడు రెండు లుక్స్ ఒకదానికొకటి పూర్తిగా భిన్నంగా ఉంటాయి. సినిమా ప్రారంభమైనప్పుడు నేను 72 కిలోలు ఉన్నాను. తర్వాత ముకుంద్ ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీలో ఉన్నట్లు చూపిన సన్నివేశాల కోసం 80 కిలోలకు పెరిగాను. ఆ తర్వాత ఆయన మేజర్‌గా ఉన్నప్పటి సీన్స్ కోసం 75 కిలోలకు వచ్చాను. ఈ సినిమా వల్ల నేను కూడా మానసికంగా దృఢంగా మారాను. ముకుంద్ సర్ జీవితంలో ఏం జరిగిందో అందరికీ తెలిసిందే. కథ చివరి నుంచి మొదలవుతుంది. ఇంగ్లిష్, హిందీ భాషల్లో ఇలాంటి చిత్రాలు ఎన్నో చూశాం. కానీ, దీనికోసం మేము స్క్రీన్‌ప్లేను భిన్నంగా ప్రయత్నించాం. ఈ క్లైమాక్స్ అందరి హృదయాలను హత్తుకుంటుంది' అని చెప్పారు.



# మీనాకుమారిగా కియారా?

కబురు సినిమా అక్టోబర్ 25..

అద్భుతమైన నటనతో పరిశ్రమలో మంచి గుర్తింపు, గౌరవాన్ని సొంతం చేసుకున్న దివంగత నటి మీనా కుమారి బయోపిక్‌లో కథానాయిక కియారా అడ్వాణీ కనిపించనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. సిద్ధార్థ్ పి.మల్హోత్రా దర్శకత్వంలో మీనా కుమారి జీవితం ఆధారంగా 'కమల్ ఔర్ మీనా' అనే చిత్రం రూపొందుతున్నట్లు ఇటీవలే ప్రకటించింది చిత్రబృందం. ఇందులో కృతి సనన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడామె స్థానంలో కియారాను ఎంపిక చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. మీనా ప్రేమకథలోని కొన్ని సంఘటనల ఆధారంగా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో కియారా సైతం నటించడానికి ఉత్సాహంగా ఉన్నట్లు, త్వరలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం కియారా జాబితాలో 'డాన్ 3', 'వార్ 2' చిత్రాలున్నాయి.

# చిరంజీవిని కలిసిన నాగార్జున.. ఎందుకంటే!

కబురు సినిమా అక్టోబర్ 25..



అగ్ర కథానాయకుడు చిరంజీవిని హీరో నాగార్జున కలిశారు. త్వరలో జరగనున్న ఏయన్నార్ అవార్డుల కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ ఫొటోలను నాగార్జున తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. 'ఈ ఏడాది నాకెంతో ప్రత్యేకమైనది. నాన్నగారి శతజయంతి వేడుకలకు చిరంజీవి, అమితాబ్ బచ్చన్ రానున్నారు. దీంతో ఈ వేడుక మరింత ప్రత్యేకం కానుంది. ఈ శతజయంతి వేడుకను మరుపురానిదిగా చేద్దాం' అని పేర్కొన్నారు. 2024కు గాను ఏయన్నార్ జాతీయ అవార్డు ను చిరంజీవికి ఇవ్వనున్నట్టు నాగార్జున గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్టోబరు 28న ఈ పురస్కారం ప్రదానం చేయనున్నారు. ఆ వేడుకకు బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ప్రస్తుతం నాగార్జున పంచుకున్న ఫొటోలు వైరల్‌గా మారాయి. ఇద్దరు అగ్రహీరోలను ఒకే ఫ్రేమ్‌లో చూసేసరికి అభిమానులు ఖుష్ అవుతున్నారు.ఇక వీరి సినిమాల విషయానికొస్తే.. చిరంజీవి 'విశ్వంభర' చకచకా ముస్తాబవుతోంది. ఆయన కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలు. కునాల్‌కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇందులో చిరంజీవి హనుమాన్ భక్తుడిగా కనిపించనున్నారు. నాగార్జున 'కుబేర'లో నటిస్తున్నారు. ధనుష్ ప్రధాన పాత్రలో శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తోన్న చిత్రమిది. రష్మిక, జిమ్ సర్భ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించనున్నారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com